ప్రజాశక్తి

శుక్రవారం 12 డిసెంబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

గ్రేటర్ గుంటూరుకు కసరత్తు

- రూరల్ మండలంలోని 11 గ్రామాల విలీనానికి ప్రతిపాదనలు
- ఆమోదం కోసం నేడు నగరపాలక సంస్థ అత్యవసర సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు రూరల్ మండలం పరిధిలోని 11 గ్రామాలను విలీనానికి అనుమతిస్తూ ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపేందుకు నగరపాలక సంస్థ అత్యవసర సమావేశం శుక్రవారం నిర్వహించనున్నారు. విలీనం కోసం ఆయా గ్రామ పంచాయతీల నుంచి జిల్లా పంచాయతీ అధికారికి తీర్మానాలు అందగా ఆయన ప్రతిపాదనల మేరకు తమ అనుమతి తెలిపేందుకు కౌన్సిల్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశామని నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు. 11 గ్రామాల పరిధిలో 35,409 మంది జనాభా ఉన్నారు. రూ.7.42 కోట్ల ఆదాయం వస్తోంది. రూరల్ మండలంలోని 10 గ్రామాలైన గోరంట్ల, నల్లపాడు, రెడ్డిపాలెం, అడవితక్కెళ్లపాడు, పెదపలకలూరు, చోడవరం, పొత్తూరు, ఏటుకూరు, అంకిరెడ్డిపాలెం, బుడంపాడును 2013లో కార్పొరేషన్‌లో విలీనం చేయగా అంతకు ముందు గడ్డిపాడు గ్రామాన్ని విలీనం చేశారు. తాజాగా మండలంలో మిగిలిన 11 గ్రామాలైన లాల్‌పురం, వెంగళాయపాలెం, చల్లావారిపాలెం, చినపలకలూరు, జొన్నలగడ్డ, తురకపాలెం, గొర్లవారిపాలెం, తోకవారిపాలెం, దాసుపాలెం, మల్లవరం, ఒబుల్ నాయుడుపాలెం విలీనం ద్వారా నగరపాలక సంస్థ పరిధి పెంచి గ్రేటర్‌గా మార్చేందుకు కసరత్తు జరుగుతోంది. మున్సిపల్ ఎన్నికల రానున్న నేపథ్యంలో ఈనెల 31వ తేదీలోగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాల్సి ఉంది.

ఇప్పటికే విలీనమైన గ్రామాల్లో నగరపాలక సంస్థకు అధికంగా పన్నులు చెల్లిస్తున్నా అభివృద్ధి, మౌలిక సదుపాయాలపై తమ డివిజన్లను పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు గగ్గోలు పెడుతున్నా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు దీనిపై దృష్టి పెట్టడం లేదు. ఈ నేపథ్యంలో రూరల్ మండలంలోని అన్ని పంచాయతీలు నగరపాలక సంస్థలో విలీనమైతే కొత్త గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ఎంత సమయం పడుతుందనేది ప్రశ్నార్థకమైంది. ఇప్పటికే రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో కనీసం తాగునీటి సరఫరా కూడా సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పంచాయతీల్లో ఉండే పన్నులకు కార్పొరేషన్‌కు ఉండే పన్నులకు భారీ వ్యత్యాసం ఉంది. ఆస్తి విలువ ఆధారంగా పన్నుల భారం పడనుంది. ఏటా పన్నులు పెరుగుతున్నాయి. నగరపాలక సంస్థ పరిధిలో మరో 35 వేల మంది జనాభా పెరగనున్నారు. ఇక మీదట ఇదే పద్ధతిలో మొత్తం రెండు మండలాలు కార్పొరేషన్ పరిధిలో ఉండేలా మండల పరిషత్‌కు సంబంధం లేకుండా 11 గ్రామాల విలీనానికి నగరపాలక సంస్థ తీర్మానంతో పంచాయతీ అధికారులు ప్రతిపాదనలు త్వరలో ప్రభుత్వానికి పంపనున్నారు.

రాజకీయ కక్షల కోసం పనిచేస్తున్న పోలీస్ వ్యవస్థ

పిన్నెల్లి సోదరులపై అక్రమ కేసులు - మాజీ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. గుంటూరులోని తన నివాసంలో నాయకులు నూరిఫాతిమా, డైమండ్‌బాబుతో కలిసి గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పిన్నెలి సోదరులు లొంగిపోతుంటే పోలీసులు కావాలని నానా యాగి చేస్తున్నారని, రామకృష్ణారెడ్డిని పరామర్శించడానికి కూడా వైసిపి నాయకులకు అవకాశం ఇవ్వలేదని అన్నారు. ఆయన్ను కలిసే హక్కు తమకు లేదా అని ప్రశ్నించారు. గుంటూరులోని నాయకులు గృహనిర్బంధం విడ్డూరంగా ఉందని, రాజకీయ కక్షలకు మాత్రమే పోలీస్ వ్యవస్థ పనిచేస్తోందని అన్నారు. చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు 144 సెక్షన్ అమలులో ఉన్నా పవన్ కళ్యాణ్ రోడ్డు మీద పడుకున్నాడు కదా? అని అన్నారు. వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలోని రెండు టిడిపి గ్రూపుల మధ్య విభేదాలు కారణంగా హత్య జరిగిందని ఎస్పీనే స్వయంగా చెప్పినా రాజకీయ కుట్రతోనే పిన్నెలి సోదరులను ఈ కేసులో పోలీసులు చేర్చారని విమర్శించారు.

మంత్రి హామీ - ఆందోళన విరమణ

ప్రజాశక్తి - మంగళగిరి : తమకు రావాల్సిన రాయితీల కోసం స్థానిక ఎపిఐఐసి భవనం వద్ద ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు 8 రోజులుగా చేస్తున్న ఆందోళన పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ హామీతో గురువారం ముగిసింది. 8 వేల మందికి రూ.600 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉండగా జెఎసి నాయకులతో చర్చించిన మంత్రి వచ్చే మార్చి లోపు అందరికీ రాయితీ చెల్లింపునకు హామీనిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఆనర్‌బాబు, రాజశేఖర్, రమేష్, శ్రీనివాసరావు, కె.సత్య, నాగలక్ష్మి, మేరీ, మరియమ్మ పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలతో మాట్లాడుతున్న మంత్రి టిజి భరత్

400 గ్రాముల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పట్టణంలో అత్యంత రద్దీగా ఉండే గుంటూరు రోడ్డులోని బట్టల షాపు లైన్లోని ఒక గదిలో టూటౌన్ ఎస్ఐ లేఖ ప్రియాకం తన సిబ్బందితో గురువారం మధ్యాహ్నం తనిఖీలు చేపట్టి 400 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ గదిలో కృష్ణా జిల్లా వీరులపాడు మండలం జమ్మవరం గ్రామానికి చెందిన ఊదర నాగేశ్వరరావు నివశిస్తున్నాడు. గంజాయికి అలవాటుపడ్డ నిందితుడు డబ్బు కోసం తానే గంజాయి విక్రేతగా మారినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని సిఐ సిహెచ్.ప్రభాకర్‌రావు తెలిపారు.

స్వాధీనం చేసుకున్న గంజాయితో పోలీసులు

కళ్లు, ముక్కు మూసుకుని బడులకు!

- అపరిశుభ్రంగా పాఠశాల పరిసరాలు
- పశువుల మలమూత్ర విసర్జనతో దుర్వాసన

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక సంగడిగుంట, 15వ డివిజన్‌లోని వడ్డెపాలెం ప్రాంతంలోని 55, 78, 79 నంబర్ గల ప్రభుత్వ పాఠశాలల వద్ద పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. విద్యార్థులు పాఠశాలకు రోజూ వచ్చి, పోయేటప్పుడు దుర్వాసన వస్తోంది. ఒకే ప్రాంతంలో ఈ మూడు పాఠశాలల్లో సుమారు 150 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాల గేటు బయట ఉన్న ఇసుకను తొలగించకపోవటంతో దాంట్లోనే పశువులు, కుక్కలు మల మూత్ర విసర్జన చేస్తున్నాయి. వాటిని తొలగించకపోవటంతో ఉదయాన్నే పాఠశాలకు వస్తున్న విద్యార్థులకు దర్శనమిస్తున్నాయి. తరగతులు జరిగేటప్పుడు కూడా పాఠశాలలోకి దుర్వాసన వస్తున్నట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఈ పరిసరాలు ప్రతిరోజూ పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

పాఠశాల వద్ద ఇసుకపై పశువుల మల, మూత్ర విసర్జన

ఫిరంగిపురం వైస్ ఎంపిపిగా అనురాధ

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండల కేంద్రమైన ఫిరంగిపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్లో గురువారం ఉదయం 11 గంటలకు వేమవరం గ్రామానికి చెందిన ఏ అనురాధ మండల పరిషత్ ఉపాధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు స్థానిక ఎంపీడీవో పి శివ సుబ్రహ్మణ్యం తెలిపారు. తాడికొండ నియోజ కవర్గ సమన్వయకర్త వనమాల వజ్రాబాబు డైమండ్ బాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వైకాపా పార్టీకి చెందిన వేమవరం గ్రామ నివాసి ఏ. అనురాధ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైకాపా మండల పార్టీ అధ్యక్షులు మార్పుల శివరామిరెడ్డి, జడ్పిటిసి కత్తి రేణమ్మ ఎంపీపీ షహేలా నర్గీస్ మొదటి ఉపాధ్యక్షురాలు మార్పుల విజయలక్ష్మి. ఎంపీటీసీలు, సర్పంచులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

'హంస' ప్రత్తిపాడు తాలూకా కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపీ హంస) మండల మర్రిపూడి వెంకటేశ్వరావు అధ్యక్షుడిగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మజేటి రామకృష్ణారావు పర్యవేక్షణలో గురువారం ప్రత్తిపాడు తాలూకా కార్యవర్గ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాయింట్ కార్యదర్శిగా కె.శివ ప్రసాద్, ట్రెజరర్‌గా ఏం.వీ రత్నా ప్రియ, ఆర్గనైజ్ సెక్రటరీ గా శేషమ్మ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ డి. కిరణ్ ,జిల్లా సిటీ ప్రసిడెంట్ పిడికిటి నరేంద్ర, జిల్లా సెక్రటరీ రాజ్య లక్ష్మి,జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఏం.డి షరీఫ్,జిల్లా నర్సింగ్ అసోసియేషన్ ఉమెన్ సెక్రటరీ ఆషా లత,వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత కుమారి ప్రమాణం స్వీకారం చేయించి వారికి వారికి అభినందనలు తెలియజేశారు.

రైలు ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి - తెనాలి

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన పై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం సుమారు 60 ఏళ్ల వ్యక్తి తెనాలి, విజయవాడ రైలు మార్గంలోని చిలువూరు రైల్వే స్టేషన్ సమీపంలో మూడో లైను పై రైలు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మ తి చెందాడు. సమాచారం అందుకున్న తెనాలి జీఆర్పీ పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి మ తదేహాన్ని తెనాలి వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఆచూకీ తెలిసిన వారు 9849234990 నంబరులో సంప్రదించాలని ఇన్‌చార్జి ఎస్ఐ పి. రమేష్‌బాబు కోరారు.

నంబర్ వన్‌గా ఎపి టూరిజం అభివృద్ధి

సాగర్ లాంచీ స్టేషన్,ఎత్తిపోతలను సందర్శించిన చైర్మన్ బాలాజీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

సీఎం చంద్రబాబు నేత త్వంలో ఏపీ పర్యాటక శాఖ ను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉండేందుకు కృషి చేస్తానని ఏపీ పర్యాటక అభివ ద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ అన్నారు.గురువారం టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.దారు నాయక్‌తో కలిసి పర్యాటక కేంద్రాలైన నాగార్జున సాగర్ లాంచీ స్టేషన్ , ఎత్తిపోతలను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. నూతన టూరిజం పాలసీతో భారీగా పెట్టుబడులు వస్తాయన్నారు. సిఐఐ భాగస్వామ్య సదస్సులో ఏపీ టూరిజం రూ.19 వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో ఒప్పందాలు కుదర్చుకున్నట్లు తెలిపారు. సాగర్ లాంచీ స్టేషన్ లో రెండు చిన్న బోట్లను త్వరలోనే నూతనంగా ప్రవేశ పెడతామన్నారు .ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ ఎస్ ఈ ఈశ్వరయ్య,జీఎం నాంచారయ్య, డివిఎం కృష్ణ చైతన్య, జిల్లా టూరిజం ఆఫీసర్ నాయుడమ్మ,మేనేజర్లు మస్తాన్ బాబు,యల్లాల బ్రహ్మం, మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్,స్థానిక టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

అంజుమన్ కమిటీ షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పొన్నూరు : అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో పొన్నూరు పట్టణంలో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ సముదాయాన్ని గురువారం ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ప్రారంభించి మాట్లాడుతు తక్కువ వ్యవధిలో షాపింగ్ సముదాయ నిర్మాణాన్ని పూర్తి చేసిన అంజుమన్ కమిటీకి అభినందనలు తెలియజేశారు. పొన్నూరు పట్టణం లోని అంజుమన్ కమిటీ అభివృద్ధి కోసం రూ.2లక్షలు వ్యక్తిగతంగా విరాళం ప్రకటించారు. మైనార్టీల అభివృద్ధి ధ్యేయంగా కూటమి పార్టీ, మా కుటుంబం పని చేస్తుందన్నారు. నియోజకవర్గ పరిధిలో మైనారిటీల అవసరాలకు కావాల్సిన కమ్యూనిటీ భవనాల నిర్మాణాన్ని త్వరలో చేపడతా మన్నారు.ముస్లిం మైనారిటీలలో అర్హులైన నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఏర్పాటు చేస్తా మన్నారు. కార్యక్రమంలో అంజుమన్ కమిటీ అధ్యక్షులు మక్బుల్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ విస్తృత తనిఖీలు

- 45 మంది అధికారులతో 135 మంది సిబ్బంది బృందాలు 3089 సర్వీసులు తనిఖీ

- రూ. 4.84 లక్షల అపరాధ రుసుం విధింపు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మండల పరిధిలోని తెనాలి డి3 సెక్షన్ పరిధిలో గురువారం విద్యుత్ తనిఖీలు నిర్వహించినట్లు విజిలెన్స్ డిపిఈ ఎస్.ఎ కరీమ్, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ సత్యనారాయణ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఆపరేషన్ విభాగం పర్యవేక్షక ఇంజనీరు సి.హెచ్ రమేష్ ఆధ్వర్యంలో గుంటూరు విజిలెన్స్ అధికారులు 45 బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. సోమసుందరపాలెం, తేలప్రోలు, కొత్తపాలెం, నేలపాడు, బుర్రిపాలెం గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి అనధికార అదనపు లోడ్లుతో పాటు విద్యుత్ చౌర్యం, మాల్ప్రాక్టీస్ మల్టిపుల్ విభాగాల్లో మొత్తం 3089 సర్వీసులను తనిఖీలు చేసినట్లు తెలిపారు. అనధికార లోడులపై 61 కేసులు నమోదు చేసి రూ. 4.02 లక్షలు వసూలు చేయగా మాల్ ప్రాక్టీస్ కేసులు 3 నమోదుచేసి రూ. 62 వేలు అపరాధ రుసుము వసూలు చేసినట్లు తెలిపారు. అసలైన వాడకంకంటే బిల్లు తక్కువుగా చెల్లించిన ఒకరిపై రూ. 20 వేలు అపరాధ రుసుము విధించామన్నారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని అందుకు కఠిన శిక్షలు తప్పవని డి సత్యనారాయణ హెచ్చరించారు. విద్యుత్ చౌర్యం ఫిర్యాదులపై 9440812263, 9440812361 నంబర్లకు నేరుగా గాని వాట్సాప్ ద్వారా గాని పిర్యాదు చేయవచ్చన్నారు. అక్రమ విద్యుత్ పై సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. తనిఖీల్లో ఆపరేషన్ డివిజన్ డిఈ బోరుగడ్డ అశోక్ కుమార్, విజిలెన్స్ డిఈ లు ఎన్ మల్లికార్జున ప్రసాద్, కె రవికుమార్, ఎస్ శ్రీనివాసరావు, విజిలెన్స్, ఆపరేషన్ విభాగాల ఎఈ లు, ఇతర సిబ్బంది పాల్గున్నారు.

పని ప్రదేశంలో గుండెపోటుతో పంచాయతీ మేస్త్రీ మృతి

నివాళులర్పించిన సర్పంచ్ రాధిక, రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - కొల్లిపర

కొల్లిపర పంచాయతీ మేస్త్రి సిఐటియు నాయకులు గోదా సుందర్రావు ఆకస్మిక మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి సర్పంచ్ పిల్లి రాధిక సంతాపం తెలిపారు. ఉదయము పంచాయతీ ఆఫీసు తాళం తీసే సమయంలో ఒకసారిగా కుప్పు కూలిపోగా, తోటి ఉద్యోగులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తీసుకెళ్లగా మరణించినట్లు వారు తెలిపారు. మట్టి ఖర్చులు కింద సర్పంచి ఉపసర్పంచ్ రూ.15000 మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. సుందర్ రావుకు భార్య కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శుక్రవారం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - తాడికొండ : ఆటోను లారీ ఢీ కొట్టిన ఘటనలో మహిళా మృతి చెంది నలుగురికి తీవ్ర గాయాలైన ఘటన గురువారం లాం క్వారీ వద్ద చోటుచేసుకుంది.సేకరించిన వివరాల ప్రకారం ఆటోలో ధాన్యం బస్తాలను లోడ్ చేసుకొని లాం శివారు తాతిరెడ్డిపాలెంలో ధాన్యం బస్తాలను దించి ఆటో గుంటూరు వైపుగా వెళ్ళుతుండగా, ఈ క్రమంలో జొన్నలగడ్డ అడ్డరోడ్డు వద్ద ఎదురుగా లారీ వచ్చి ఢీకొట్టింది. లారీ వేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టడంతో పక్కనే ఉన్న క్వారీ గుంతలోకి ఆటోతో సహ లారీ దూసుకెళ్లింది. ఆటో ఉన్న ఐదుగురు ప్రయాణికులో ఇక్కుర్తి ఉమాదేవి(55) తీవ్ర గాయలతో ఘటనా స్థలంలోనే మృతి చెందింది. ఆటో డ్రైవర్ కు మరో నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. గ్రామస్తులు స్పందించి ఆటోలోని క్షతగాత్రులను క్వారీ గుంతలో నుంచి బయటకు తీసి 108కు సమాచారం అందించటంతో క్షతగాత్రులను వైద్యం నిమిత్తం గుంటూరులోని జీజీహెచ్కు తరలించారు.ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ అక్కడ నుంచి పారిపోయాడు.క్షతగాత్రుల వివరాలు తెలియరాలేదు.

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE COURT, TENALI
O.S. 54/2024

Between :
Sanagala Sirisha ... Plaintiff
(Its rep by Sanagala Koti Reddy)
Vs
Javangula Padmavathamma ... Defendant

To,
Javangula Padmavathamma,
W/o. HarinathBabu, Gandhi Nagar,
Nandulapeta, Tenali,
Guntur Dist.

అనే మీ పేరుపై దావాలో ప్రతివాదిగా వున్నారు. మీకు పై కోర్టు నుండి ఎన్నిసార్లు దావాసమన్లు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా 26-12-2025కు వాయిదా వేసివున్నారు. కావున ఆ రోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరుగానీ, లేదా మీ ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచో కోర్టువారిచే చట్టప్రకారం తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 26-12-2025

పి.ఎస్.రావు, వాది తరపున అడ్వకేట్,
ఆర్.ఎల్.పేట, తెనాలి.
సెల్: 9848305808

CHANGE OF NAME

I, ISMAIL (Old Name) S/O. SHAIK ADAM SAHEB, Resident of 17-11-11, Anandapet 9th Line Ponnur Road, Guntur, Guntur District, Pin Code : 522003, Andhra Pradesh, India. have Changed my name to **SHAIK MAHAMMAD ISMAIL** (New Name), S/O **SHAIK ADAM SAHEB,** Here After my name is known as **SHAIK MAHAMMAD ISMAIL** (NEW NAME).

మహారాజశ్రీ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) : గురజాల వారి కోర్టు
ఐ.పి. 73/2025

బిట్వీన్ :
మామిళ్ళ వెంకటయ్య .... పిటీషనర్
వర్సెస్
గుర్రపు చిన అంకాలు వగైరాలు .... రెస్పాండెంట్స్
To
1. Gurrapu Chinna Ankalu, s/o Venkaiah, Age: 50 years, Yadava, R/o Koppunuru Village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ(JD) Court, Macherla.
2. Kadiyala Kotaiah, s/o Guravaiah, Age: 40 years, Yadava R/o Koppunuru Village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ(JD) Court, Macherla.
3. Jallela Kondalu, s/o Chinna Mallaiah, Age:48 years, Yadava R/o. Koppunuru Village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ(JD) Court, Macherla.
4. Jallela Rangaiah, s/o Chinna Mallaiah, Age: 46 years, Yadava R/o Koppunuru Village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ(JD) Court, Macherla.
5. Gundala Koteswara Rao, s/o Peda Kotaiah, Age: 50 years, Yadava R/o Koppunuru Village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ (JD) Court, Macherla.
6. Ramavath Kasna Naik, s/o Malla Naik, Age:60 years, Sugali R/o Koppunuru Village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ(JD) Court, Macherla.
7. Ramavath Ranga, s/o Kasna Naik, Age: 37 years, Sugali R/o Koppunuru Village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ (JD) Court, Macherla.
8. Tagulla Srinu, s/o Yallaiah, Age: 40 years, Yadava R/o Koppunuru Village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ (JD) Court, Macherla.
9. Eereti Venktatchaiah, s/o Hanumantha Rao, Age: 38 years, Yadava R/o Koppunuru Village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ(JD) Court, Macherla.
10. Gurrapu Sivaiah, s/o Peda Kotaiah, Age:36 years, Yadava R/o Koppunuru Village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ (JD) Court, Macherla.
11. Dasari Bujji, s/o Peda Nasar, Age:40 years, Yerukula R/o Koppunuru Village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ(JD) Court, Macherla.
12. Ramavath Srinu, s/o Balaji, Age:46 years, Sugali R/o Koppunuru Village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ(JD) Court, Macherla.
13. Jallela Nagendra, w/o Srinu, Age: 45 years, Yadava R/o Koppunuru Village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ(JD) Court, Macherla.
14. Chivarla Ram Malliah, s/o Yellaiah, Age:55 years, Yadava R/o Koppunuru Village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ (JD) Court, Macherla.
15. Ramavath Deva Naik, s/o Hanumanthu Naik, Age: 38 years, Sugali R/o Koppunuru Village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ(JD) Court, Macherla.
16. Mettu Srinivasa Reddy, s/o Konda Reddy, Age: 50 years, Reddy R/o Koppunuru Village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ (JD) Court, Macherla.
17. Naddi Peddi Raju, s/o Pullaiah, Age: 55 years, Yadava R/o Thalapalli Village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ (JD) Court, Macherla.
18. Boligorla Rambabu, s/o Bitchalu, Age: 50 years, Yadava R/o Thalapalli Village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ (JD) Court, Macherla.
19. Pachipala Srinu, s/o Papaiah, Age:56 years, Yadava R/o Atchamakunta Village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ(JD) Court, Macherla.
20. Pachipala Sirimalli, S/o. Yadava R/o. Atchamakunta Village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ(JD) Court, Macherla.
21. Tagulla Kotaiah, s/o Peda Narsaiah, Age:42 years, Yadava R/0. Subbareddypalem village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ (JD) Court, Macherla.
22. Marla Sriramulu, s/o Gangulu, Age:55 years, Yadava R/o Nagulavaram village, Macheral Mandal, Palnadu Dist. Pin:522426. CJ (JD) Court, Macherla.
23. Chuttapakala Muttaiah, s/o Kotaiah, Age: 50 years, R/o Near Srikrishna Temple Rentachintala village, Rentachintala Mandal, Palnadu Dist. Pin:522421. CJ (JD) Court, Gurazala.
24. Gundala Siva, S/o Gangaiah, Age:30 years, Yadava R/o Kothapullareddy gudem village, Veldurthy Mandal, Palnadu Dist. Pin:522613. CJ (JD) Court, Macherla.
25. Gangaiah, Age: 43 years, Yadava R/O. Veldurthy Mandal, Palnadu Dist. 1 Gundala Chiranjeevi, S/o Kothapullareddy gudem village Pin: 522613. CJ (JD) Court, Macherla. Gurazala Mandal, Palnadu Dist. ' Pin:522415. CJ (JD) Court, Gurazala.
26. Veerla Kasaiah, s/o Gangaiah, Age:45 years, R/o Madugula village, Gurazala Mandal, Palnadu Dist. Pin: 522415. CJ (JD)
27. Sankratri Nagaraju, s/o Nageswara Rao, Age:35 years, Yadava R/o Madugula village, Court, Gurazala.
28. Mamilla Saidulu, s/o Narayana, Age: 40 years, Yadava R/O. Timmapuram village, Neredugommu Mandal, Nalgonda Dist. Telangana. Pin:508248. CJ(JD) Devarakonda.
29.Nallabothula Kondalu, S/o Not Known to the Petitioner, Age: 35 years, Yadava R/o Kammalapalli village, Chandampeta Mandal, Nalgonda Dist. Telangana. Pin:508243. CJ(JD) Court, Devarakonda.
30. Sripathi Krishnaiah, S/o Latchaiah, Age:72 years, R/o Timmapuram village, Neredugommu Mandal, Nalgonda Dist. Telangana. Pin: 508248. CJ (JD) Court, Court, Devarakonda.
31. Vadithe Sankar, s/o Kasna, Age: 50 years, R/o Kasarasipalli village, Neredugommu Mandal, Nalgonda Dist. Telangana. Pin:508248. CJ (JD) Court, Devarakonda.
32. Bomma Saidaiah, s/o Iddaiah, Age:45 years, Yadava R/o Pedda Gummadam village, Pedda Adiserlapalli Mandal, Nalgonda Dist. Telangana. Pin:508243. CJ(JD) Court, Devarakonda.
33. The Official Receiver, District Court Complex, Guntur.

పై నంబరు ఐ.పి. నందు పిటిషనరు అయిన మామిళ్ళ వెంకటయ్యను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచు మీ అందరిపై ఐ.పి.ని దాఖలు చేయగా, శ్రీకోర్టు వారు మీ అందరికి జనరల్ నోటీసుల నిమిత్తం ప్రకటన ద్వారా తెలియజేయవలసినదిగా ఆర్డరు వేసినందున ది. 29-12-2025 వ తేదీ ఉదయం 10.30 గంటలకు మీరు స్వయముగా గానీ లేదా ప్లీడరుగారి ద్వారాగాని కోర్టువారి ఎదుట హాజరై మా ఆక్షేపణను తెలియజేయవలసినదిగా కోరడమైనది.
వాయిదాతేది : 29-12-2025

CH. RAMI REDDY, B.Sc., B.L.
ADVOCATE & NOTARY
GURAZALA - 522415 Guntur District, A.P.
Cell No:9441409796

మహారాజశ్రీ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) : గురజాల వారి కోర్టు
ఐ.పి. 72/2025

బిట్వీన్ :
గంగవరపు సుబ్బారెడ్డి .... పిటీషనర్
వర్సెస్
మద్దికర కృష్ణారెడ్డి వగైరాలు .... రెస్పాండెంట్స్

1. Maddikarra Krishna Reddy, S/o. Not known, Hindu, Aged 75 years, R/o. H-No:15-1-565, 3rd Lane, Near Municipality Water Tank, Macherla Town and Mandal, Palnadu District 522 426. CJCJD, Macherla.
2. Nakka Subba Reddy, S/o. Koti Reddy, Hindu, Aged 50 years, R/o. H- No:15-1-652, 2nd Lane, Behind Janardhan Reddy House, Macherla Town and Mandal, Palnadu District - 522 426. CJCJD, Macherla.
3. Maddikarra Parvathi, W/o. Not known, Hindu, Aged 60 years, R/o. H- No:15-1-355, 3rd Ward, Behind Court, Macherla Town and Mandal, Palnadu District - 522 426. CJCJD, Macherla.
4. Katakam Venkata Ramana, W/o. Narasimha Rao, Hindu, Aged 45 years, R/o. H-No: 15-1-100, 1st Lane, Near Mora Bhaskar House, Macherla Town and Mandal, Palnadu District - 522 426. CJCJD, Macherla.
5. Kondasani Mangi Reddy, S/o. Koti Reddy, Hindu, Aged 50 years, R/0. H-No:15-1-250, 3rd Ward, Opp: Municipal Water Plant, Macherla Town and Mandal, Palnadu District - 522 426. CJCJD, Macherla.
6. Mettu Konda Reddy, So. Not known, Hindu, Aged 45 years, R/o. H- No:15-2-252, Poleramma Temple Street, Macherla Town and Mandal, Palnadu District - 522 426. CJCJD, Macherla.
7. Mora Ramakrishna Reddy, S/o. Venkateswara Reddy, Hindu, Aged 40 years, R/o. H-No:15-1-223, 3rd Ward, Subbaramireddy Bazaar, Macherla Town and Mandal, Palnadu District 522 426. CJCJD, Macherla.
8. Yandlamuri Lingaiah, S/o. Not known, Hindu, Aged 50 years, R/o. MSR Township, Macherla Town and Mandal, Palnadu District - 522 426. CJCJD, Macherla.
9. Maddikarra Srinivasa Reddy, S/o. Not known, Hindu, Aged 30 years, R/o. H-No:15-1-278, Poleramma Temple Street, Macherla Town and Mandal, Palnadu District - 522 426. CJCJD, Macherla.
10. Martala Jojireddy, S/o. Narayana Reddy, Hindu, Aged 45 years, R/o. H-No:15-1-234, 3rd Ward, Macherla Town and Mandal, Palnadu District - 522 426. CJCJD, Macherla.
11. Suryadevara Narasimha Rao, S/o. Not known, Hindu, Aged 60 years, R/o. H-No:15-1-287, Near Pullarao House, Macherla Town and Mandal, Palnadu District - 522 426. CJCJD, Macherla.
12. Chirumamilla Ranga Rao, S/o. Not known, Hindu, Aged 65 years, R/o. H-No:15-1-434, Masjid Opposite street, Macherla Town and Mandal, Palnadu District - 522 426. CJCJD, Macherla.
13. Kunduru Gurava Reddy, S/o. Venkata Reddy, Hindu, Aged 50 years, R/o. Kambhampadu Village, Macherla Mandal, Palnadu District - 522 426. CJCJD, Macherla.
14. Puli Linga Reddy, S/o. Subba Reddy, Hindu, Aged 40 years, R/0. Mandadi Village, Veldurthy Mandal, Palnadu District - 522 613. CJCJD, Macherla.
15. Gujjala Papi Reddy, S/o. Malla Reddy, Hindu, Aged 45 years, R/o. Mandadi Village, Veldurthy Mandal, Palnadu District 522 613. CJCJD, Macherla.
16. Nallapu Nagireddy, S/o. Hanimi Reddy, Hindu, Aged 50 years, R/o. Mittamedapalli Village, Veldurthy Mandal, Palnadu District - 522 613. CJCJD, Macherla.
17. Lekkala Nasaraiah, S/o. Ramaiah, Hindu, Aged 45 years, R/o. Loyapalli Village, Veldurthy Mandal, Palnadu District - 522 613. CJCJD, Macherla.
18. Gongadi Tirupatireddy, S/o. Venkata Reddy, Hindu, Aged 40 years, R/o. Near Anjaneya swamy Temple, Paluvoigate Village, Rentachintala Mandal, Palnadu District - 522 421. CJCJD, Gurazala.
19. Golamari Srinivasa Reddy, S/o. Yogireddy, Hindu, Aged 45 years, R/o. H-No: Chinnapa Reddy, Paluvoigate Village, Rentachintala Mandal, Palnadu District - 522 421. CJCJD, Gurazala.
20. Martala Umamaheswara Reddy, S/o. Not known, Hindu, Aged 50 years, R/o. H-No:2-76, Rentachintala Village and Mandal, Palnadu District 522 421. CJCJD, Gurazala.
21. Tumma Dhanalakshmi, W/o. Not known, Hindu, Aged 40 years, R/o. H-No:2-89, Rentachintala Village and Mandal, Palnadu District - 522 421. CJCJD, Gurazala.
22. Tadikamalla Guruvulu, S/o. Venkateswarlu, Hindu, Aged 50 years, R/o. Polepalli Village, Durgi Mandal, Palnadu District 522 612. CJCJD, Macherla.
23. Gowreddy Subba Reddy, S/o. Venkata Reddy, Hindu, Aged 35 years, R/o. Polepalli Village, Durgi Mandal, Palnadu District CJCJD, Macherla.
24. Kondasani Rama Brahma Reddy, S/o. Venkata Reddy, Hindu, Aged 45 years, R/o. Polepalli Village, Durgi Mandal, Palnadu District - 522 612. CJCJD, Macherla.
25. Tammisetti Narasimha Rao, S/o. Not known, Hindu, Aged 40 years, R/o. Mutukuru Village, Durgi Mandal, Palnadu District - 522 612. CJCJD, Macherla.
26. Dondapati Saida Rao, S/o. Not known, Hindu, Aged 40 years, R/o. Mutukuru Village, Durgi Mandal, Palnadu District - 522 612. CJCJD, Macherla.
27. Ramavath Swamy Naik, S/o. Mothilal, Hindu, Aged 36 years; R/0. Chintala Thanda Village, Macherla Mandal, Palnadu District 426. CJCJD, Macherla.
28. Ramavath Krishna, S/o. Mothilal, Hindu, Aged 32 years, R/o. Chintala Thanda Village, Macherla Mandal, Palnadu District - 522 426. CJCJD, Macherla.
29. Banavath Mangya Naik, S/o. Bheema Naik, Hindu, Aged 55 years, R/o. Chakrayapalem Village, Bollapalle Mandal, Palnadu District - 522 614, CJCJD, Vinukonda.
30. Kota Peri Reddy, S/o. Peda Venkata Reddy, Hindu, Aged 38 years, R/o. Yerragondapalem Village and Mandal, Prakasam District- 522 337, CJCJD, Markapur.
31. Jatavath Pandya, S/o. Kasnya, Hindu, Aged 60 years, R/o. Pilliguntla, Tirumalagiri Mandal, Nalgonda District 508 223, CJCJD, Tirumalagiri.
32. Jatavath Narasimha, S/o. Guna, Hindu, Aged 35 years, R/o. Pilliguntla, Tirumalagiri Mandal, Nalgonda District Tirumalagiri.
33. The Official Receiver, Court Buildings, Guntur.

పై నంబరు ఐ.పి. ని మీ అందరిపై పిటిషనరు అయిన గంగవరపు సుబ్బారెడ్డి దాఖలు చేసి అతన్ని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచు పిటిషన్ దాఖలు చేసినందున శ్రీకోర్టు వారు మీ అందరికీ జనరల్ నోటీసుల నిమిత్తం ప్రకటన ద్వారా తెలియజేయవలసినదిగా ఆర్డరు వేసినందున ది. 29-12-2025వ తేదీ ఉదయం 10.30 గంటలకు మీరు స్వయముగా గానీ లేదా ప్లీడరుగారి ద్వారాగాని కోర్టువారి ఎదుట హాజరై మా ఆక్షేపణను తెలియజేయవలసినదిగా కోరడమైనది.

వాయిదాతేది : 29-12-2025

CH. RAMI REDDY, B.Sc., B.L.
ADVOCATE & NOTARY
GURAZALA - 522415 Guntur District, A.P.
Cell No:9441409796

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 6వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్.నెం.1174/2022

బిట్వీన్:
కట్టమూరి నరేంద్ర బాబు .....వాది
మరియు
షేక్ అబ్దుల్ సలాం ..... ప్రతివాది

టు,
షేక్ అబ్దుల్ సలాం, తండ్రి.లేటు బాజీద్ సాహెబ్, నివాసం: డోర్ నెం.3-29-39/34/1, కృష్ణ నగర్ 7వ లైను, గుంటూరు.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను ముట్టనందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.22-01-2026కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ॥గం॥ 10-30 ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:22-01-2026

వలివేటి నాగేశ్వరరావు,
వాది తరపు అడ్వకేట్,
కన్నా వారి తోట 5వలైను, గుంటూరు.

నోటీసు
మహారాజశ్రీ తెనాలి 1అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ.నెం.76/2025 ,ఐ.ఎ.నెం.77/2025 మరియు ఐ.ఎ.నెం.78/2025 ఇన్ ఓ.యస్.నెం.56/2019

బిట్వీన్:
కారుమంచి అమృతమ్మ(డైడ్) వగైరాలు ...పిటీషనర్లు/వాదులు
మరియు
కారుమంచి వెంకట రమణ వగైరాలు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు,
3వ రెస్పాండెంటు/ప్రతివాది: కారుమంచి శివ గంగమ్మ,భర్త.కోటయ్య, నివాసం.అన్నవరం గ్రామం, కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావా లోని ఐ.ఎ.నెంబర్లు 76/2025 %ఽ 77/2025 ఽ% 78/2025 ఇన్ ఓ.యస్.నెం.56/2019 పిటీషనులలో 3వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.23-12-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:23-12-2025

జె.శివరామకుమార్,
పిటీషనర్లు/ వాదులు తరపు అడ్వకేట్,
తెనాలి, గుంటూరు జిల్లా.

మహారాజశ్రీ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్), గురజాల వారి కోర్టు నందు
ఐ.పి. 74/2025

బిట్వీన్ :
చింతా నాగయ్య .... పిటీషనర్
వర్సెస్
తలిశెట్టి శ్రీనివాసరావు, వగైరా .... రెస్పాండెంట్స్

టు,
1) తలిశెట్టి శ్రీనివాసరావు S/o పెద లచ్చయ్య, 50 సం॥లు, వ్యాపారం, డోర్‌నెం.2-31, వీరాపురం గ్రామం దగ్గర, శాంతినగర్, పిడుగురాళ్ళ మండలం, పల్నాడుజిల్లా.
2) తలిశెట్టి ఆంజనేయులు, S/o పెద లచ్చయ్య, 48 సం॥లు, వ్యాపారం, డోర్‌నెం.2-31, వీరాపురం గ్రామం దగ్గర, శాంతినగర్, పిడుగురాళ్ళ మండలం, పల్నాడుజిల్లా.
3) గోపిశెట్టి వెంకటేశ్వర్లు, S/o తిరుమలయ్య, 55 సం॥లు, వ్యాపారం, డోర్‌నెం. 5-42, మాచవరం గ్రామం, మండలం, పల్నాడుజిల్లా.
4) గోపిశెట్టి వెంకట్రామయ్య S/o తిరుమలయ్య, 52 సం॥లు, వ్యాపారం, డోర్‌నెం. 5-40, మాచవరం గ్రామం, మండలం, పల్నాడుజిల్లా.
5) శ్రీసాయి ఫెర్టిలైజర్స్, రిప్ బై ఇట్స్ ప్రొప్రయిటర్ జి.నాగార్జున, ధర్మవరం గ్రామం, దుర్గి మండలం, పల్నాడుజిల్లా.
6) ది అఫీషియల్ రిసీవర్, జిల్లా కోర్టు కాంప్లెక్స్, గుంటూరు.

పై నెంబరు ఐ.పి.ని మీ అందరిపై పిటీషనరు చింతా నాగయ్య దాఖలు చేసి అతన్ని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషన్ దాఖలు చేసినందున, శ్రీ కోర్టువారు మీ అందరికీ జనరల్ నోటీసుల నిమిత్తం ప్రకటన ద్వారా తెలియజేయుటకు ఆర్డరు వేసినందున ది. 29-12-2025వ తేదీ ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలియజేయ వలసినదిగా కోరడమైనది.

వాయిదాతేది : 29-12-2025

CH. RAMI REDDY, B.Sc., B.L.
ADVOCATE & NOTARY
GURAZALA - 522415 Guntur District,
Cell No:94414 09796

In The Court of The Civil Judge (Senior Division) Kavali.
OS NO: 124/2007

Between :
G. NarasimhaRao - Plaintiff
Vs
A. BhaskarRao (died) and others - Defendents

To,
D5) **Ala Prameela,**
W/o **Venkata Bhaskar Rao,**
D.No. 7-17-150, 3rd line,
Serinagar, Gunturu.
D6) **Ala Sathishkumar,**
S/o **VenkataBhaskarrao,**
D.No. 6-13-34, 1st line,
Arandalpet, Gunturu.
D7) **Anneboyina Venkata Indrani,**
W/o **Venkata ramanaiah,**
D/o VenkataBhaskarrao,
Door No. 11-2-329/2 Mailaragadda Namala gunta,Gunturu. అనువారికి,

ఈ నంబరున వాది మీపై దావా అర్జీ దాఖలు చేసి యున్నందున మీకు నోటీసు నిమిత్తం **తే18-12-2025 దికి** వాయిదా వేయబడి ఉన్నది. **ఆ దినం పగలు 10.30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట మీరు హాజరై, ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల నీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

ఇట్లు
ఎన్.ఎస్. కిరణ్ కుమార్
వాదితరపు న్యాయవాది, కావలి.

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 12 వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
యం.వి.ఓ.పి.నెం.377/2020

బిట్వీన్:
మేకల సుభాషిణి వగైరాలు ....పిటీషనర్లు
మరియు
బి.మధుసూధన రావు వగైరాలు ....రెస్పాండెంట్లు

టు,
R-1: బి.మధు సూధన రావు, తండ్రి.గోపాలరావు, నివాసం డోర్ నెం.8-3-101,బుచ్చయ్య తోట, గుంటూరు,(ఓనర్,హీరో హొండా ఫ్యాషన్ ఫ్లస్ మోటార్ సైకిల్ నెం.AP07AP9573)
R-2:: షేక్ రెహంతుల్లా, తండ్రి.పకృద్దీన్, నివాస డోర్ నెం.6-176,పాత బస్టాండ్, ఇస్లాం పేట, మంగళగిరి (పోస్టు & మం), గుంటూరు జిల్లా.

పై నెంబరు ఓ.పి.లోని పిటీషనర్లు యాక్సిడెంటులో మేకల ఐజయ్య మరణించినందున నష్టపరిహారం కొరుచూ పిటీషను దాఖలు చేయగా సదరు పిటీషనులో రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.22-12-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ॥గం॥10-30 ని॥లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:22-12-2025

బి.బాలాజీ విశ్వనాథ రెడ్డి,
పిటీషనర్లు తరపు అడ్వకేట్,
నగరం పాలెం,గుంటూరు

శ్రీయుత గౌరవ 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు ఒంగోలు
IA NO 454/2024 IN IA NO 480/2019 IN OS NO 189/2017

మధ్య:
రామిశెట్టి అనురాధ మరియు ఇంకొకరు ..పిటీషనర్లు
వర్సెస్
రామిశెట్టి రాంగోపాల్ మరియు ముగ్గురు ...రెస్పాండెంట్లు

నోటీసు

TO:
ఆర్-1: రామిశెట్టి రాంగోపాల్, తండ్రి రాధాక్రిష్ణ మూర్తి.
ఆర్-3: రామిశెట్టి మల్లిఖార్జునరావు, తండ్రి రాంగోపాల్
ఇరువురి నివాసం డోరు నెం. 10-90-24, అమరావతి ప్లాట్స్, చెంచు పేట, ఉడకాలనీ, తెనాలి, గుంటూరు జిల్లా.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పై దావాలోని పిటీషనులో తేది 26-12-2025 న మీ ఇరువురి హాజరు నిమిత్తం వాయిదా అయివున్నందున ఆరోజు మీరు స్వయంగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ ఉదయం 10-30 గం॥లకు హాజరై మీ యొక్క వాదనలను వినిపించుకోవలసినది. లేనియెడల కోర్టు వారు పై కేసులో మీ పరోక్షముగా తీర్మానము చయుదురని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
బి. సురేంద్ర చక్రవర్తి
షేక్ ఉస్మాన్ సాహెబ్
పిటీషనర్ల తరపు న్యాయవాదులు ఒంగోలు,
ప్రకాశం జిల్లా.
సెల్ 9848440105

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్.నెం.853/2021

బిట్వీన్:
వింత గోపి రెడ్డి. .....వాది
మరియు
నల్లమోతు రవి కృష్ణ ..... ప్రతివాది

టు,
నల్లమోతు రవి కృష్ణ, తండ్రి.ప్రసాద రావు, నివాసం.సిరిపురం గ్రామం, మేడి కొండూరు మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను ముట్టనందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.07-01-2026కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ॥గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:07-01-2026

కొమ్మారెడ్డి రామకృష్ణారెడ్డి,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

ఒంగోలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A.NO. 72/2021 IN EP NO 20/2021 IN OS NO 628/1995

కోటా సత్యనారాయణ ...DHR
మరియు
పోస్టు మరియు టెలిగ్రాఫ్స్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ NJ 673, ఒంగోలు రిప్రజెంటెడ్ బై ప్రెసిడెంట్ మరియు వగైరాలు ...JDRs

To:
JDR 4
బందా లక్ష్మీనరసమ్మ W/O B.V.N చిరంజీవి, 6వ లైను, అరండల్ పేట, గుంటూరు.

నోటీసు

పై నెంబర్ EP లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ ముట్టనందున మీ నోటీసు నిమిత్తం తేది 24.12.2025న వాయిదా అయి యున్నది తేది 24.12.2025న ఉదయం గం 10.30 పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని హాజరుపడి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెయను లేని యెడల మీ పరోక్షమున కేసు తీర్మానము చేయబడునని తెలుసుకోగలరు

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది 24.12.2025
ఒంగోలు
తేది 10.12.2025 **ఇట్లు**

M. గంగాధర రావు
K. శివ ప్రసాదరావు
DHR తరపు అడ్వకేట్స్ ఒంగోలు

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఎ.యస్.నెం.237/2024

బిట్వీన్:
రుద్రపాటి రాజేశ్వరి వగైరాలు ....అప్పీలెంట్స్
మరియు
కొండమూరి రాము వగైరాలు ...రెస్పాండెంట్లు

టు,
R-5: చుక్కా శిరీష, భర్త లేటు చుక్కా మురళి,
R-6: చుక్కా వెన్నెల, తండ్రి లేటు చుక్కా మురళి,
R-7: చుక్కా వరుణ ఆరోన్,
తండ్రి లేటు చుక్కా మురళి,
R-6 & R-7 మైనర్లు అయినందున గార్డియన్ తల్లి చుక్కా శిరీష, అందరి నివాసం డోర్ నెం.2-21, పొన్నెకల్లు గ్రామం, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు అప్పీలు దావా లో 5 నుండి 7వ రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.08-01-2026కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ॥గం॥ 10-30 ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది.08-01-2026

జి.మైకేల్ ప్రభాకర్,
అప్పీలెంట్లు తరపు అడ్వకేట్,
గుంటూరు, సెల్:99591 27487

నెల్లూరు జిల్లా జైలుకు పిన్నెల్లి సోదరులు

మాచర్ల కోర్టులో లొంగిపోగా రిమాండ్ విధించిన న్యాయమూర్తి

ప్రజాశక్తి - మాచర్ల

వెల్దుర్తి మండలం గుండ్లపాడు జంట హత్యల కేసులో నిందితులైన, మాచర్ల మాజీ ఎమ్మెల్యే, వైసిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గురువారం మధ్యాహ్నం మాచర్ల కోర్టులో లొంగిపోయారు. మాచర్ల అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ 14 రోజులు రిమాండ్ విధించారు. వీరికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యపరీక్షలు నిర్వహించి పోలీస్ బందోబస్తు మధ్య నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు.

ఈ ఏడాది మే 24న గుండ్లపాడుకు చెందిన టిడిపి నాయకులు జె.వెంకటేశ్వర్లు, జె.కోటేశ్వరరావు హత్యకు గురయ్యారు. ఈ ఘటన పల్నాడు జిల్లాలో సంచలనం రేపింది. ఈ జంట హత్యల కేసులో ఎ6గా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎ7గా ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డి ఉన్నారు. ఈ కేసులో వీరికి ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను కొట్టేస్తూ ఆగస్టు 29న హైకోర్టు తీర్పు ఇచ్చిది. దీంతో సుప్రీంకోర్టులో పిటిషన్ వేయగా నవంబర్ 28న సుప్రీంకోర్టు వీరి పిటిషన్ కొట్టవేసింది. రెండు వారాల్లోగా లొంగిపోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే గురువారం పిన్నెల్లి సోదరులు మాచర్ల కోర్టులో లొంగిపోయారు. ఈ క్రమంలో పట్టణంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు 144 సెక్షన్ విధించి, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

పరామర్శ నేరమా : వైసిపి నాయకులు

కోర్టులో పిన్నెల్లి సోదరులు లొంగిపోతున్న సంగతి అందరికి తెలిసిందేనని, ఈ సందర్భంగా ఆయనను పరామర్శించడానికి తాము వెళతుంటే రాత్రి నుంచి ఇంటి చుట్టూ ఎస్ఐలు, కానిస్టేబుల్స్ పెట్టి అక్రమంగా గృహనిర్బంధం చేయడం దారుణమని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖరరావు, మాజీ ఎమ్మెల్యే అన్న రాంబాబు, వైసిపి పొన్నూరు, సత్తెనపల్లి నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు ఇన్నార్జిలు అంబటి మురళి, గజ్జల సుధీర్ భార్గవరెడ్డి, వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల అన్నారు. కోర్టు సమీపంలో వారు మీడియాతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మాచర్ల వెళ్లే దారిలో సుమారు 20 నుంచి 25 చెక్ పోస్టులు పెట్టి ఎవరూ మాచర్లకు వెళ్లకుండా అడ్డుకున్నారని అన్నారు. ఈ కేసులో ప్రమేయం లేకున్నా సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి కోర్టులో లొంగిపోతున్న రామకృష్ణారెడ్డిని పరామర్శించడానికి అవకాశం లేకుండా నిర్బంధం చేశారని, నిర్బంధానికి గురిచేస్తున్న వారందరికీ కాలం గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు.

పిన్నెల్లి సోదరులను నెల్లూరు జైలుకు తరలిస్తున్న పోలీసులు, పరామర్శకువచ్చి మీడియాతో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

25-31 తేదీల్లో రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో ఈ నెల 25-31 తేదీల్లో రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండ లాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. పోటీలకు సంబంధించిన ఏర్పాట్ల పనులను గురువారం ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించే ఈ పోటీలు పల్నాడు ప్రాంతానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. ఈ ఏడాది కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఎద్దుల యజమానులు, పందెం ఆడించే వారు భారీ సంఖ్యలో హాజరవుతారని చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతిక శుక్ల

మాతృ మరణాలను నిరోధించండి : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కాన్పు, తదనంతర మాతృ మరణాలను నిరోధించాలని వైద్యారోగ్య శాఖాధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. జిల్లా స్థాయి మాతృ మరణాల పర్యవేక్షణ కమిటీ సమావేశం నరసరావుపేటలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించగా కలెక్టర్ మాట్లాడుతూ హైరిస్క్ ప్రెగ్నెన్సీలపై ఉన్నతాధికారులకు క్షేత్రస్థాయి సిబ్బంది ముందుగానే సమాచారం ఇవ్వాలన్నారు. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలు, గర్భిణుల ఆరోగ్య, ఆదాయ స్థితిగతులను బట్టి హైరిస్క్ ప్రెగ్నెన్సీలను గుర్తించాలని చెప్పారు. జిల్లాలో చోటు చేసుకున్న 5 మాతృ మరణాలపై సంబంధిత అధికారుల నుంచి వివరణ కోరారు. బాధితుల కుటుంబీకుల నుంచి అభిప్రాయాలు స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధి గౌతమి, డిసిహెచ్ఎస్ ఎం.ప్రసూన, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రాంబాబు, డిఎల్‌డిఒ మాధవీలత పాల్గొన్నారు.

సూచికల ఆధారంగానే పాలనా చర్యలు

స్వర్ణాంధ్ర ప్రగతి సూచికలపై జిల్లా అధికారులు, సాంకేతిక సిబ్బందికి, ప్రణాళికా శాఖ సంచాలకులకు అవగాహన సదస్సు నిర్వహించగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ రంగాల్లో మెరుగైన పాలన, అభివృద్ధి పర్యవేక్షణ కోసం కీలక పనితీరు సూచికలు ఉపయోగిస్తుందని, వీటి ద్వారా ప్రభుత్వ పనితీరును అంచనా వేయడంతో పాటు 'స్వర్ణాంధ్ర-2047' వంటి లక్ష్యాలను సాధనకు మార్గనిర్దేశం చేస్తాయని చెప్పారు. ప్రధాన పనితీరు సూచికలకు సంబంధించి పర్యవేక్షణకు 200లకు పైగా ప్రభుత్వ విభాగాలు, అర్బన్ లోకల్ బాడీస్ కోసం పనితీరు సూచికలను ప్రభుత్వం గుర్తించిందని వీటిని సిఎం, ఇతర ఉన్నతాధికారులు నెలవారీ, త్రైమాసిక, వార్షిక ప్రాతిపదికన సమీక్షిస్తారని తెలిపారు. వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు, ఆర్థిక వ్యవస్థ, విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, ఇ-పరిపాలన వంటి కీలక రంగాల్లో పనితీరు సూచికలను అమలు చేస్తున్నారని చెప్పారు.

రెండో విడత భూ సమీకరణ ప్రభావంపై ప్రభుత్వం స్పష్టతివ్వాలి

జీవనోపాధి కోల్పోయే అన్ని రంగాల ప్రజల అభిప్రాయాలనూ పరిగణలోకి తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - అమరావతి

రాజధాని రెండో విడత భూమి సమీకరణ ప్రాంతంలో కౌలురైతులు, సన్నచిన్నకారు రైతులు, కార్మికులు, కూలీలు, చేతివృత్తుల వారిపై పడే పరిస్థితిపై ప్రభుత్వం స్పష్టతివ్వాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు కోరారు. స్థానిక తల్లం బ్రహ్మయ్య స్మారక భవన్లో పట్నాల సత్యనారాయణ అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమావేశంలో రవిబాబు మాట్లాడుతూ మండలంలోని వైకుంఠపురం, పెద్దమద్దూరు, ఎండ్రాయి, కర్లపూడి గ్రామాల్లో పట్టా, ప్రభుత్వ భూములు సుమారు 8587 ఎకరాలు తీసుకోనున్నట్లు ప్రభుత్వం చెబుతోందని, ఈ క్రమంలో ఆయా గ్రామాల్లోని అన్ని రంగాల ప్రజల అభిప్రాయాలను, వారిపై పడే ప్రభావాన్ని, పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూములు తీసుకుంటే వ్యవసాయంపై ఆధారపడినవారు, కార్మికులు, వివిధ వృత్తులవారు, చిరువ్యాపారుల జీవనం ప్రమాదంలో పడుతుందని, వారికి మెరుగైన జీవనోపాధి కల్పనకు ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. ల్యాండ్ పూలింగ్‌పై జరుగుతున్న గ్రామసభల్లో రైతులు, ప్రజలు లేవనెత్తిన అంశాలకు సమాధానమివ్వకుండా సిఎంను, మంత్రును అడిగి చెబుతామనడం సరికాదన్నారు. అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్న ఎస్సీ, ఎస్టీల, ఈనాం భూములను సాగుదార్లకు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. భూములిచ్చిన రైతులకు ప్లాట్లు కేటాయిస్తారో స్పష్టత లేదని అన్నారు. మొదట విడత జరిగిన ల్యాండ్ పూలింగ్ మీదనే అక్కడ భూములిచ్చిన రైతుల సందేహాలకు ప్రభుత్వం సరైన సమాధానం చెప్పటం లేదని, రెండో విడతలో తీసుకున్న తర్వాత ఇక్కడి వారి పరిస్థితి ఎలాగుంటుందోనని ఆందోళన సర్వత్రా నెలకొందని చెప్పారు. ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పనులనూ ఆపేస్తారని ప్రచారమవుతోందని, అదే జరిగితే కూలీలు తీవ్ర ఇబ్బందుల్లో పడతారని, అందువల్ల ఉపాధి హామీని కొనసాగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు బి.సూరిబాబు, షేక్ మొహిదీన్‌వలి, ఎన్.వెంకటేశ్వరరాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జి.రవిబాబు

చురుగ్గా ఆటోనగర్ పనులు

త్వరితగతిన మౌలిక వసతుల కల్పన
షాపుల నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా రుణాలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మెకానిక్‌లకు ఆటోనగర్ కల త్వరలోనే సాకారం కానుంది. కొన్నేళ్ల కిందట వందల మంది మెకానిక్‌లు పట్టణంలో రోడ్డపక్క, చెట్లకింద, రూ.వేలకువేలు చెల్లించి అద్దె భవనాల్లో షాపులు నిర్వహించుకునేవారు. ఈ రంగంలో 14 రకాల వారు ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చొరవతో పోతవరం గ్రామం సమీపంలో 2011లో 42 ఎకరాల్లో ఆటోనగర్ పేరుతో 600 మంది మెకానిక్‌లకు వారే సొంతంగా షెడ్లు వేసుకునేలా ప్లాట్లను కేటాయించినా ఆటోనగర్ నిర్మితం కాలేదు. వైసిపి ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి విడదల రజిని పలుమార్లు శంకుస్థాపనలు చేసినా పనులు కాలేదు. ప్రస్తుతం ఆటో నగర్ పనులు వేగవంతమైనట్లు మోటార్ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ అధ్యక్షులు నల్లమోతు సాంబశివరావు (బుజ్జి మేస్త్రి) చెప్పారు. పనులను అధికారులు, యూనియన్ నాయకులు పర్యవేక్షిస్తున్నారు. ముళ్ల చెట్లను, కంప మొక్కలను తొలగిస్తున్నారు. రోడ్లు, కాల్వలు, విద్యుత్, బోర్ల తదితరాలను త్వరలోనే పునరుద్ధరిస్తామని, మెకానిక్‌లకు మౌలిక వసతులన్నీ కల్పిస్తామని అధికారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతానికి స్థలం కేటాయించబడిన వారు ఎవరి షెడ్లను వారు వేసుకోవాలని, ఆర్థిక స్తోమత లేకుంటే బ్యాంకుల ద్వారా ప్రభుత్వం రుణ సదుపాయం కల్పిస్తుందని అధికారులు తెలిపారు. ఇప్పటికే సుమారు 200 ప్లాట్లను మెకానిక్‌లకు రిజిస్ట్రేషన్ చేయించామని ఐఎమ్‌డి కింద 250 మంది మెకానిక్‌లు కట్టిస్తున్నారని, ప్రస్తుతానికి మొత్తం 613 ప్లాట్లను బాగుచేయిస్తున్నామని చెబుతున్నారు. ఇందులో అన్ని సామాజిక తరగతుల వారికీ ప్లాట్లు కేటాయించారు. ఇప్పుడున్న ప్లాట్లు చాలకపోతే మరో 20 ఎకరాలనూ కేటాయించేలా చర్యలు చేపట్టాలని తహశీల్దార్‌కు ఎమ్మెల్యే సూచించినట్లు యూనియన్ నాయకులు చెబుతున్నారు.

దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు : ఏవో

ప్రజాశక్తి-ఈపూరు

దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకుని మద్దతు ధర పొందాలని రైతులకు మండల వ్యవసాయాధికారి ఆర్.రామారావు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ప్రమాణాలపై మండలంలోని కొచ్చర్లలో ఆయన రైతులతో గురువారం అవగాహన కల్పించారు. ఏవో మాట్లాడుతూ తేమశాతం ఎక్కువగా ఉంటే రెండ్రోజులు ఆరబెట్టుకోవాలని సూచించారు. ఈపూరు, వనికుంట, కొండ్రముట్ల, ఇనుమెళ్ల, చిట్టాపురం, ఎ.ముప్పాళ్ల, అంగలూరు, కొచ్చర్ల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని చెప్పారు. 'ఎ' గ్రేడ్ రకమైతే క్వింటాళ్కు రూ.2389, 75 కేజీల బస్తాకు రూ.1792, సాధారణ రకమైతే క్వింటాళ్కు రూ.2369, బస్తాకు రూ.1777 చొప్పున మద్దతు ధరగా నిర్ణయించినట్లు వివరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కోటేశ్వరరావు, అజయ్, హుస్సేన్ పాల్గొన్నారు.

ప్రతి వార్డులో హోం, క్లస్టర్ కంపోస్ట్ తయారీ

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలోని ప్రతి వార్డుసచివాలయం పరిధిలో అపార్టమెంట్లు గ్రూప్ హౌసెస్‌లో పర్యావరణహితంగా క్లస్టర్ కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటుకు ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం ఇన్నర్ రింగ్‌రోడ్డు, రెడ్డిపాలెం, మధురానగర్, స్తంభాల గరువు ప్రాంతాల్లో పర్యటించి, పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇళ్లల్లో వచ్చే వ్యర్థాలతో ఎరువు తయారు చేసేలా ప్రతి సచివాలయం పరిధిలో ప్రజలకు హోం, క్లస్టర్ కంపోస్ట్‌పై ప్రజారోగ్య అధికారులు అవగాహన కల్పించాలన్నారు. డిసెంబర్ నెలాఖరుకు ప్రతి సచివాలయం పరిధిలో కనీసం 50 ఇళ్లల్లో హోం కంపోస్ట్, 10 అపార్మెంట్లలో క్లస్టర్ కంపోస్ట్ యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. హోం, క్లస్టర్ కంపోస్ట్‌ల ద్వారా వచ్చిన ఎరువుని వారు తమ పరిసరాల్లో మొక్కలకు వినియోగించుకున్నాక, మిగిలితే జిఎంసి కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటుందని చెప్పారు. పర్యటనలో డిఈఈ రమేష్‌బాబు, ఎస్ఎస్ ఐజాక్ పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

సమగ్ర సర్వే పరిశీలన...

నగరంలో జరుగుతున్న సమగ్ర సర్వేకి నగర ప్రజలు తగిన సమాచారం అందించి సహకరించాలని, నోడల్ అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే వేగవంతానికి పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం స్థానిక శ్యామల నగర్‌లో వార్డు సచివాలయ కార్యదర్శులు చేస్తున్న సర్వేలో పాల్గొని, ఆన్‌లైన్ విధానాన్ని పరిశీలించారు. కార్యదర్శులు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు ధరించాలన్నారు.

సిఐటియు జాతీయ మహాసభను జయప్రదం చేయాలని విస్తృత ప్రచారం

ఎర్రబాలెంలో పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న ఎం రవి

తాడేపల్లిలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆశా కార్యకర్తలు

నిధివసూలు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : జనవరి 4న చలో విశాఖ కార్యక్రమంను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు ఎం. రవి కోరారు. మండలం లోని ఎర్రబాలెం లో పారిశుధ్య కార్మికుల తో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో సిఐటియు అఖిల భారత మహాసభలు జరగనున్నాయని అన్నారు. ఈ మహాసభల సందర్భంగా జనవరి 4వ తేదీన విశాఖ లోకార్మిక మహా ర్యాలీ, బహిరంగ సభ జరుగు తాయని అన్నారు. ఈర్యాలీ, బహిరంగ సభలలో రాజధాని ప్రాంతంలోని కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని కోరారు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకు వచ్చిన లేబర్ కోడ్‌లు కార్మిక వర్గానికి ఉరి తాళ్లుగా మారతాయని అన్నారు. కార్పొరేట్ల మెప్పుకోసం వారికి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసేందు కె లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని లేబర్ కోడ్ లు ఉపసంహరించుకునే వరకు కార్మిక వర్గం దశలవారీగా ఆందోళనలకు సిద్ధమవు తుందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాజధాని ప్రాంత నాయకులు టి బాబు ఎస్కే సుభాని వి అంకమ్మ రావు టి ఆదిలక్ష్మి కె కోటేశ్వరి ఎం పార్వతి ఎన్ దివ్య మేరీ శ్రీలక్ష్మి సుజాత పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి :సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో తాడేపల్లిలో గోడపత్రిక ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు తాడేపల్లి మండల కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడుతూ సిఐటియు అఖిలభారత మహాసభలకు మండలంలోని అన్ని రంగాల కార్మికులు చలో విశాఖకు తరలిరావాలన్నారు. ఈ సందర్భంగా గోడ పత్రికను ఆవిష్కరించారు. మహాసభ ను వేలాది మంది కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి కే లక్ష్మి, తాడేపల్లి మండల కార్యదర్శి వేముల రేణుక, విజయ్ శ్రీవిజయ కరుణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి ఫిరంగిపురం: ఫిరంగిపురంలో సిఐటియు ఆధ్వర్యంలో జాతీయ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో నాయకులు మాట్లాడుతు మమాసభ జయప్రదం చేయడానికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యమంలో నాయకులు షేక్ మస్తాన్ వలి, మార్పుల వెంగళరెడ్డి, వెంకటేశ్వర్లు అంకమ్మ రావు రామారావు వెంకటేశ్వరరావు బాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సమ్మె కాలపు వేతనాలు వెంటనే చెల్లించాలి

ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

గత సంవత్సరం మున్సిపల్ కార్మికులు తమ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ జులైలో చేసిన సమ్మె కాలపు జీతాలను వెంటనే చెల్లించాలని, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఎం.టి.ఎం.సి పరిధిలోని వడ్డేశ్వరం జాతీయ రహదారి వద్ద ఉన్న కె.బి భవన్ లో తాడేపల్లి మండల పారిశుధ్య కార్మికుల మహాసభ మున్సిపల్ కార్మికుల మండల నాయకులు కె కృష్ణ తులసి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ కార్మికుల సమస్య లపై సమ్మె చేసిన కార్మికులకు సమ్మె కాలపు వేతనం ఇస్తామని మున్సిపల్ శాఖ మంత్రి అంగీకరించారని అన్నారు. సంవత్సర కాలం గడుస్తున్న ఇప్పటికీ వారికి జీతాలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. క్రిస్మస్, నూతన సంవత్సరము పండుగల సందర్భంగా నైనా మున్సిపల్ కార్మికులకు చెల్లించి, రాష్ట్ర ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 2023 లో కార్మికులు 17 రోజులు సమ్మె చేసిన సందర్భంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం రాతపూర్వకంగా హామీలు ఇచ్చారు కానీ నెరవేర్చలేదన్నారు. రిటైర్డ్ బెనిఫిట్స్ చెల్లిస్తామని, కార్మికుల దహన సంస్కారాలకు రూ. 15000 ఇస్తామని, ఆప్కాస్‌లో చేరుస్తామని అనేక హామీలు ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయిన ఇప్పటికీ పారిశుద్య కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని అన్నారు. 270 జీవో ని గత ప్రభుత్వం కార్మికులను తొలగించేందుకు తీసుకువస్తే, అదే పద్ధతిని కూటమి ప్రభుత్వం వర్క్ అవుట్సోర్సింగ్ పేరుతో కొనసాగించడం చూస్తుంటే, కార్మికుల పట్ల చిత్తశుద్ధి లేదని ఆయన విమర్శించారు. కార్మికులు 25, 30 సంవత్సరాలు గుడ్డి చాకిరి చేస్తూ చనిపోతే, ఆ కార్మికుల పనిలో వేరే కొత్త కార్మికులను రూ.450 పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. చనిపోయిన కార్మికుల కుటుంబాల నుండి వాళ్ళ పిల్లలను పనిలోకి తీసుకోవాలని అన్నారు. కార్మికులందరినీ ఆప్కాస్ లోని కొనసాగించి, సంక్షేమ పథకాలను ఆంక్షలు లేకుండా, కోతలు లేకుండా అమలు చేయాలన్నారు. క్లాప్ డ్రైవర్లకు 24 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని, ఎన్ ఎం ఆర్ లను పర్మనెంట్ చేసి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించుకుంటే భవిష్యత్తులో పారిశుద్ధ్య మున్సిపల్ కార్మికుల పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. అనంతరం 16 మందితో పారిశుధ్య కార్మికుల మండల కమిటీ ఏర్పడింది. గౌరవాధ్యక్షులుగా పల్లె కృష్ణ, మండల అధ్యక్షులుగా ఒర్సు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శిగా మేకల డేవిడ్, ఉపాధ్యక్షులుగా చొక్కా మరియదాస్, సహాయ కార్యదర్శిగా కె కృష్ణ తులసి, మరో 10 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకొన్నారు. మహాసభలో ఏపీ మున్సిపల్ ఎం టి ఎం సి కార్యదర్శి ఎస్ఎస్ చెంగయ్య, ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి భక్తుల సంసోన్, పారిశుద్ధ్య కార్మికులు ప్రసాద్, కోటేశ్వరి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

తెనాలిలో హైడ్రామా

వైసిపి నేత శివకుమార్‌కు నోటీసులిచ్చేందుకు మోహరించిన పోలీసులు

- మాజీ ఎమ్మెల్యేకు, పోలీసులకు మధ్య వాగ్వివాదం

ప్రజాశక్తి - తెనాలి

మాజీ ఎమ్మెల్యే, వైసిపి తెనాలి నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నా బత్తుని శివకుమార్ కు నోటీసులు ఇచ్చి హౌస్ అరెస్ట్ చేసేందుకు వచ్చిన పోలీసులతో తీవ్ర వాగ్వాదం జరిగింది. దౌర్జన్యంగా పోలీసులు ఇంటిలోకి ప్రవేశించి, వ్యక్తిగత పనుల నిమిత్తం బయటికి వెళుతున్న తనను అడ్డుకోవడం సమంజసం కాదని, ఇలాంటి పరిస్థితులు మరోసారి పునరావృతం కాకుండా మంత్రి నాదెండ్ల మనోహర్ చర్యలు తీసుకోవాలని శివకుమార్ అన్నారు. వివరాలలోకి వెళితే గురువారం ఉదయం శివకుమార్ ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించారు. మాజీ మంత్రి కాకాని గోవర్ధన రెడ్డి శివకుమార్ ఇంటిలో ఉన్నట్టు సమాచారం ఉందని, దానికి తోడు మాచర్ల మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి సోదరులు కోర్టులు లొంగిపోనున్న నేపథ్యంలో అక్కడికి వెళ్లకుండా అడ్డుకునేందుకు నోటీసులు ఇచ్చేందుకు వచ్చినట్లు టూ టౌన్ సిఐ రాముల నాయక్ వెల్లడించడంతో, నోటీసులు తీసుకునేందుకు శివకుమార్ నిరాకరించారు. తను వ్యక్తిగత పనులపై వెళుతున్నానని, తనను అడ్డుకో వద్దని, అయినా తన ఇంట్లో కాకాని ఉండటం ఏమిటని పోలీసులను ప్రశ్నించారు. తనకు మాచర్ల వెళ్లే ఆలోచన లేదని, ఒకవేళ వెళితే అక్కడే అరెస్టు చేయండి అంటూ ముందుకు సాగారు. దీంతో పోలీసులకు శివకుమార్ కు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈలోగా భారీ సంఖ్యలో శివకుమార్ ఇంటికి చేరుకున్న వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పోలీసులకు, ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. శివకుమార్ వాహనాన్ని పోలీసులు అడ్డుకున్నారు. అయినా శివకుమార్ వాహనంలో బయలుదేరి పార్టీ కార్యాలయంలోకి చేరుకున్నారు. దీంతో పోలీసులు వెనుతిరిగారు.

పోలీసుల తీరుపై శివకుమార్ ఫైర్...

ఇదిలా ఉంటే పోలీసులు వ్యవహరించడం తీరుపై శివకుమార్ ఘాటుగా స్పందించారు. మాచర్ల వెళుతున్నట్లు అనుమానించి హౌస్ అరెస్ట్ కు నోటీసులు తీసుకోవాలని పోలీసులు ఇబ్బంది పెట్టినట్లు చెప్పారు. పైగా పోలీసులు ఏమైనా చేయొచ్చు.. ఎక్కడైనా వెతకొచ్చునని మాట్లాడటం పోలీసుల అత్యుత్సాహానికి నిదర్శనం అన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ విషయంపై స్పందించాలని, ప్రశాంతమైన తెనాలి కలుషితం చేసే వైఖరి మానుకోవాలని హెచ్చరించారు. పోలీసులు ఇష్టాను సారం వ్యవహరించడం కూడా సరికాదని, పరిస్థితి ఇలానే కొనసాగితే తమ వైఖరి కూడా ప్రదర్శించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

నేడు మంగళగిరిలో నిమ్మగడ్డ వర్ధంతి సభ

ప్రజాశక్తి - మంగళగిరి : సిపిఎం జిల్లా నాయకులు, మాజీ ఎమ్మెల్యే నిమ్మగడ్డ రామ్మోహన రావు 17వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సాయంత్రం మంగళగిరి పట్టణంలోని నిమ్మగడ్డ విగ్రహం వద్ద సిపిఎం మంగళగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వర్ధంతి సభ జరుగుతుందని సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు సిపిఎం సభ్యులు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నేడు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రారంభం

ప్రజాశక్తి - తెనాలి

వస్త్ర ప్రపంచంలో సరికొత్త సంచలనం సౌత్ ఇండియా షాపింగ్ మాల్ తెనాలి ప్రజలకు పరిచయం కానుంది. స్థానిక బోస్ రోడ్డులోని వీనస్ థియేటర్ ప్రాంగణంలో నూతనంగా రూపుదిద్దుకున్న సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ను ప్రముఖ సినీనటి, సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఫేమ్ మీనాక్షి చౌదరి శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ప్రారంభించనున్నారు. తెనాలి ప్రాంతంలో ఇప్పటివరకు ఉన్న వస్త్ర ప్రపంచానికి భిన్నంగా ఏర్పాటుచేసిన అతిపెద్ద షోరూమ్‌గా దీనిని చెప్పవచ్చు. ముఖ్యంగా మహిళలు, పురుషులు, పిల్లలు మెచ్చే వస్త్ర ప్రపంచంలో ఆధునికతను సంతరించుకుని మరింత శోభ నిచ్చే వస్త్రాలు అందుబాటు ధరలలో ప్రజలకు అందించనుందని నిర్వాహకులు తెలిపారు.

వారంలోగా వీధిలైట్లు ఏర్పాట్లు పూర్తి

నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలోని అన్ని డివిజన్లలో స్ట్రీట్‌లైటింగ్ ఏర్పాటు పనులు వారంలోగా పూర్తి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కౌన్సిల్ సమావేశ మందిరంలో ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది, సచివాలయాల కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రాంతాలలో స్ట్రీట్‌లైట్లు వెలగాలని, ఏర్పాటు చేసిన అన్ని పోల్స్‌కు లైట్లు ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన సామగ్రిని వెంటనే తీసుకొని యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గాల వారీగా స్ట్రీట్ లైట్లు అవసరమైన ప్రాంతాలను గుర్తించి, వీధి దీపాల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాల్‌సెంటర్, పిజిఆర్ఎస్‌కు వీధిదీపాలపై అందే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. నగరంలో పలు డివిజన్లలో అవసరమైన ప్రాంతాలలో అభివృద్ధి పనులు నిర్వహించటానికి అనుమతులు మంజూరు చేయటం జరిగిందని, సదరు అభివృద్ధి పనులు నిర్వహించటానికి కాంట్రాక్టు తీసుకున్న కాంట్రాక్టర్లు నిర్దేశిత సమయంలోపు, నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేసేలా ఇంజినీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా, త్రాగునీటి సరఫరా జరుగు సమయంలో అధికారులు క్లోరిన్ పరీక్షలు నిర్వహించి, ఫీల్డ్ విజిట్ చేయాలని, ఎక్కడైనా త్రాగునీటి సరఫరాలో సమస్యలుంటే, వెంటనే సదరు సమస్యలను పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఇన్‌ఛార్జి ఎస్ఈ సుందర రామిరెడ్డి, ఈ.ఈలు వేణు, కోటేశ్వరరావు, మేనేజర్ బాలాజీ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఏసుపాదం, నరేంద్ర, రవితేజ, భానుప్రకాష్

అంతర్ విశ్వవిద్యాలయాల బాస్కెట్‌బాల్ జట్టుకు ధనలక్ష్మి కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఎ ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎం.ఏసు పాదం, ఎన్.నరేంద్ర, ఎస్.రవితేజ, కె.భానుప్రకాష్ అంతర విశ్వవిద్యాలయాల పురుషుల బాస్కెట్ బాల్ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు గురువారం తెలిపారు. ఈనెల 8, 9తేదీలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన అంతర్ కళాశాలల పురుషుల బాస్కెట్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 24 నుండి 28 వరకు చెన్నైలో జరిగే దక్షిణ మండల అంతర విశ్వవిద్యాలయాల బాస్కెట్ బాల్ పోటీలలో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, సిహెచ్.అరవింద్, ఎం.దాసు, కె.సాయిప్రసాద్ అభినందించారు.

అక్రమ నిర్మాణాన్ని తొలగిస్తున్న దృశ్యం

అక్రమ నిర్మాణాల తొలగింపు

ప్రజాశక్తి - దాచేపల్లి

స్థానిక 3వ సచివాలయం, 9వ వార్డులో, ముత్యాలంపాడు రోడ్డులో కమిషనర్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాలను అధికారులు గురువారం తొలగించారు. పలుమార్లు నోటీసులు ఇచ్చినా ఖాతరు చేయకపోవడం తొలగించినట్లు కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దాచేపల్లి నగర పంచాయితీ పరిధిలోని ప్రజలందరూ తప్పని సరిగా అనుమతులు తీసుకొని చట్టబద్ధంగా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

ప్రాంగణ ఎంపికల్లో భావన విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అవేరిక్షిస్ సొల్యూషన్ సంస్థ,మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో స్థానిక భావన డిగ్రీ (విక్టరీ డిగ్రీ) కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వద్దుల సుబ్బారెడ్డి, డైరెక్టర్ ఎం. శ్రీనివాసరావులు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు నూరు శాతం ఉద్యోగాలు కల్పన ధ్యేయంగా క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగాలకు అవసరమైన స్కిల్స్‌ను పెంపొందించేందుకు పాఠ్యాంశాలతో పాటు విద్యార్థులకు విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ ను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. క్యాంపస్ డ్రైవ్‌లో 85 మంది విద్యార్థులు పాల్గొనగా 11మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ పి. వేణుగోపాల్ తెలిపారు. ఉద్యోగ కల్పనాధికారి డి. శివ గణేష్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

సిఐటియు మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ప్రచారం నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు సత్తెనపల్లి పట్టణ కన్వీనర్ జడ రాజకుమార్ పిలుపునిచ్చారు ఈ మేరకు గురువారం సత్తెనపల్లి పట్టణం సచివాలయాలలో ప్రచారం నిర్వహిస్తూ ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సరళీకరణ ఆర్థిక విధానాలను ప్రవేశపెడుతూ కార్మిక వర్గంపై దాడి చేస్తున్నదని అన్నారు . అందులో భాగంగానే 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు నష్టం కలిగించే 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ నిరుద్యోగం పెంచుతూ నిరంతరం దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నదన్నారు. ఈ విధానాలను తిప్పికొట్టి ప్రశ్నించే సంఘం సిఐటియు అన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు జరుగుతున్నాయని జనవరి 4న జరిగే బహిరంగ సభకు అన్ని రంగాల కార్మికులందరూ హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమం సత్తెనపల్లి పట్టణంలో సచివాలయాలు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలలో విస్త అత ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ నాయకులు డి.విమల చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అనుముల వీరబ్రహ్మం,అనంత వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పారదర్శకంగా పింఛన్ల పంపిణీ : పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అర్హులైన నిరుపేదలందరికీ పారదర్శకంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ కృతికా శు క్లా తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఏర్పాటు చేసిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను ఆమె సీఎస్‌కి వివరించారు. సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ పెన్షన్లు, రేషన్ పంపిణీ, రిజిస్ట్రేషన్, ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్య సేవలు, ప్రతీ సేవలలోనూ అవినీతికి తావులేకుండా అధికారులు పనిచేయాలని సూచించారు. పెన్షన్లను లబ్ధిదారులకు ఇంటివద్దే అందించాలని, అవినీతికి తావులేకుండా లబ్ధిదారులతో మర్యాదపూర్వకమైన ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సేవలు గురించి ప్రజల్లో అవగాహన కలిగించి, దళారీ వ్యవస్థ, అవినీతికి తావు లేకుండా రిజిస్ట్రేషన్ సేవలుండేలా కలెక్టర్లు పర్యవేక్షించాలన్నారు. కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో రేషన్ పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన సేవలతో పాటు రైతులకు ధాన్యం సేకరణలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ సేవలలో ప్రజల సంతృప్తి స్థాయి మరింత పెంచేలా చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి, డిపిఒ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈశ్వర్ పాలి ఫ్యూషన్ ఫెస్ట్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కేసానుపల్లిలోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో పల్నాడు జిల్లాలోనే మొట్ట మొదటిసారిగా డిప్లొమా విద్యార్థులకు "ఈశ్వర్ పాలి ఫ్యూషన్ ఫెస్ట్" వేడుకలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు గురువారం తెలిపారు. అతిధులుగా జె.ఎన్.టియు.కె. నరసరావుపేట నుండి మాథమాటిక్స్ హెచ్ఓడి డాక్టర్ కె.కిషోర్ బాబు, అసెండియాన్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ ఇంజినీరు షేక్. జానీ బాషా పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ షేక్ మీరావలి మాట్లాడుతూ ఫెస్ట్‌లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలు కార్యక్రమాలు, పోస్టర్ ప్రెజెంటేషన్లు చెస్ విద్యార్థుల మేధస్సు పెంచేందుకు దోహదపడ తాయన్నారు. పల్నాడు జిల్లాలోనే మొట్ట మొదటిసారిగా

అతిథులను సత్కరిస్తున్న నిర్వాహకులు

డిప్లొమా విద్యార్థులకు ఫెస్ట్ ఏర్పాటు చేయడం తమ కళాశాలకే గర్వకారణమన్నారు. కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ షేక్ కరీం మోహిద్దీన్ , కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ నజీమా, డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ప్రవీణ్ వివిధ కళాశాలల డిప్లొమా విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇద్దరు కుమారులతో తండ్రి అదృశ్యం

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని గోపువారిపాలెం ఎస్సీ కాలనీకి చెందిన మాచర్ల సురేష్ తన ఇద్దరు కుమారులతో కనిపించకుండా పోయారు. అందిన సమాచరం మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.వేణుగోపాల్ గురువారం తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన మాచర్ల సురేష్ రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామానికి చెందిన మరియకుమారికి 11 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి మాచర్ల చరణ్ తేజ (11), మాచర్ల రాజకుమార్ (8) కుమారులు కలరు. కొద్దిరోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరిగి ఆమె పుట్టింటి వెళ్లిపోయింది. మనస్తాపం చెందిన మాచర్ల సురేష్ తన ఇద్దరు పిల్లలతో ఈనెల 8వ తేదీ నుంచి కనిపించకుండా వెళ్లినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మన సంఘాలతోనే మన గ్రామాల అభివృద్ధి

ప్రజాశక్తి - బెల్లంకొండ

మండల కేంద్రమైన వెలుగు కార్యాలయంలో మన సంఘాలతో మన గ్రామాలు అనే శిక్షణ తరగతులు జరిగాయని అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఉషశ్రీ గురువారం గత మూడు రోజుల నుంచి వివోఏలు, ఈవో ప్రెసిడెంట్‌లతో శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. ఉషశ్రీ మాట్లాడుతూ మన సంఘాలు మన గ్రామాలు అభివృద్ధి అనే అంశంపై మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన డ్వాక్రా మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏడుకొండలు, మహిళా సమైక్య అధ్యక్షురాలు హజరబి, జగ్గమ్మ, బ్రహ్మం, సైదా అకౌంటె ంట్ అంజలి, మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

హోరాహోరీగా క్రీడా పోటీలు

ప్రజాశక్తి - పెదకూరపాడు

రాష్ట్ర స్థాయి కబడ్డీ, వాలీబాల్, షటిల్ బాడ్మింటన్ క్రీడా ఎంపిక పోటీలు రెండో రోజు గురువారం ఉత్సాహంగా జరిగాయి. మందడి శివరామ కాళిబాబు, రాయపూడి పాపయ్య-వెంకట సుబ్బమ్మ, తుమూలురి ఆదినారాయణ మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీల్లో డే అండ్ నైట్ కబడ్డీ క్రీడలో మొత్తం 52 జట్లు పాల్గని నువ్వా నేనా అన్నట్లు ప్రదర్శన చేస్తున్నాయి. శు క్రవారం షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఉంటాయని జి ఆర్ సిఆర్‌కే శ్రీచైతన్య పాఠశాల కరస్పాండెట్ గుత్తా కవిత, రాములు తెలిపారు. జిల్లా టిడిపి కార్యదర్శి అర్తిమళ్ల రమేష్, సీనియర్ నాయకులు బెల్లంకొండ రాంగోపాలరావు, భాష్యం ఆంజనేయులు, వడ్లమూడి అప్పారావు, గల్లా బాబు, మద్దినేని సత్యం, అంద్ర ప్రసాద్, ముంతాజ్, గల్లా శివ, గంగినేని చిన్న, దాసరి రాంబాబులు క్రీడా జట్లను పరిచయం చేసుకుని క్రీడాకారులను ఉత్సాహ పరిచారు.

స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

అంగన్‌వాడీలకు స్మార్ట్‌ఫోన్ల అందజేత

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అంగన్‌వాడీ కార్యకర్తలకు, సూపర్‌వైజర్లకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ గురువారం 5జీ స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు, చిన్నారులకు సేవలు అందించేందుకు ఈ ఫోన్లు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీలత టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాబార్డ్ డీడీఎం శరత్

గిరిజన రైతులంతా సంఘాలుగా ఏర్పడాలి

ప్రజాశక్తి - నకరికల్లు

గిరిజన రైతులందరూ ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పడాలని నాబార్డ్ డీడీఎం శరత్ అన్నారు. నకరికల్లు పంచాయతీ కార్యాలయంలో నాబార్డ్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో అవార్డు స్వచ్ఛంద సంస్థ వారిచే ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలపై రుణ సదుపాయం గురించి అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. శరత్ మాట్లాడుతూ అంతర్ పంటల మార్కెటింగ్ కొరకు నాబార్డ్‌తో పాటు ఇతర సంస్థల ప్రభుత్వ విభాగాల సహకారం అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నరసరావుపేట చీఫ్ మేనేజర్ వీరాంజనేయులు, శ్రీనివాసరావు, నకరికల్లు బ్రాంచ్ మేనేజర్ భాస్కరరావు, అవార్డు సంస్థ సీఈవో రమణారావు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న అధికారులు

మిర్చి పైరును పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి -యడ్లపాడు

మండలంలోని సొలస గ్రామంలో మిరప పొలాలను స్థానిక ఉద్యాన పరిశోధన సంస్థ లాంఫామ్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ సి.వెంకట రమణ, చిలకలూరిపేట ఉద్యాన అధికారి ఆర్. శ్రీలక్ష్మి మిరప పంటను గురువారం పరిశీలించారు. సమగ్ర సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు వివరించారు. నల్లి నివారణ, తామర పురుగుల నివారణ వైరస్ నివారణ చర్యలు గురించి వివరించారు. కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు ఎం. వీరా రెడ్డి, గ్రామ ఉద్యాన సహాయకులు, సొలస రైతులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి నాయకులు కృష్ణారెడ్డికి నివాళులు

ప్రజాశక్తి - రెంటచింతల

టిడిపి సీనియర్ నాయకులు నీటిపారుదల శాఖ మాజీ అధ్యక్షులు చేరెడ్డి కృష్ణారెడ్డి అకాల మరణం పార్టీకి తీరని లోటని టీడీపీ మండల అధ్యక్షులు సీహెచ్ అబ్బిరెడ్డి అన్నారు. గురువారం రెంటాల గ్రామానికెళ్లిన కృష్ణారెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సుమంత్ రెడ్డి, సొసైటీ చైర్మన్ అల్లం బ్రహ్మారెడ్డి, బి. రామకృష్ణ, కావూరి నాగయ్య, ప్రభు రాజు యాదవ్, ఎస్.బాలయ్య, శౌరెడ్డి, సర్వారెడ్డి పాల్గొన్నారు.

పశువులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

ప్రజాశక్తి - పెదకాకాని

పశుసంవర్ధక శాఖ, ఆత్మవారికి సహకారంతో రాష్ట్రీయ గోకుల మిషన్ ఆధ్వర్యంలో స్థానిక పశువుల ఆసుపత్రిలో గురువారం పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు పరీక్షలు చేసి నట్టల నివారణ మందులు, గేదెలకు గొంతువాపు టీకాలు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా పసుసంవర్ద శాఖ అధికారి కె.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ రైతులకు పాడి పశువుల యాజమాన్య పద్ధతులు, గేదెలలో తరచూ వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. డాక్టర్ వై.సుధాకర్, ఉప సంచాలకులు టి.శ్రీనివాసరావు, వైద్యులు సుబ్బారెడ్డి, మల్లయ్య, గుణధీర్ సిబ్బంది కీర్తి, గోపి, బాలాజీ, జీవన్, లక్ష్మణ్, వీరాస్వామి పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న టిడిపి నాయకులు

ఎల్‌వోసీ చెక్కు పంపిణీ

ప్రజాశక్తి - తాడేపల్లి

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి వైద్యఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఎల్‌వోసీ చెక్కును మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక టీడీపీ నాయకులతో కలసి టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి దారా దాసు, టీడీపీ నాయకులు బాధితునికి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మేకా పుల్లారెడ్డి, అద్దంకి మురళి,షేక్ నాగుల్ మీరా, షేక్ మస్తాన్ వలి, కేళి వెంకటేశ్వరరావు, మండవ గోపాలరావు, పి.భాస్కరరావు, షేక్ సలాం తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరించాలి

ప్రజాశక్తి - చేబ్రోలు

కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలి అని తహసిల్దార్ కె.శ్రీనివాస్ శర్మ అన్నారు. చేబ్రోలు లోని ధనలక్ష్మి రైస్ మిల్, వెంకటేశ్వర రైస్ మిల్లులను సందర్శించి, రైతు సేవ కేంద్రం నుంచి ధాన్యం కొనుగోలు విధానం, మిలింగ్ గురించి పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరణ చేయాలని మిల్లు యాజమాన్యానికి సూచించామని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులో మిల్లింగ్ చేసే క్రమాన్ని పరిశీలించిన ఆయన రైతులను ఇబ్బంది పెట్టవద్దని, అందరికీ గోతాలు ఇవ్వాలని, అలాగే రైతుల ధాన్యం ఆరబెట్టు దాని గురించి రైతులకు తెలియజెప్పాలని సూచించామన్నారు.

మాట్లాడుతున్న వీరాస్వామి

ఉపాధి శిక్షణ కోసం నిరుద్యోగుల ఎంపిక

ప్రజాశక్తి - పెదనందిపాడు

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిరుద్యోగ యువతీ యువకులకు యూత్ మెబలైజేషన్ మేళా గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా కోఆర్డినేటర్ కె.వీరాస్వామి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ యువతకు ఉపాధి కోర్సుల గురించి శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ అనంతరం వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేలా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. ఈరోజు హాజరైన 65 మందిలో 50 మంది శిక్షణకు తమ పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో గుంటి లక్ష్మీదేవి, టిడిపి మండల అధ్యక్షులు కోడూరి రాంబాబు, టిడిపి పార్లమెంటరీ నాయకులు జంపని హనుమంతరావు, సీనియర్ నాయకులు రావి శివరామకృయ్య, తెలుగు యువత అధ్యక్షులు పోపూరి రవికుమార్ పాల్గొన్నారు.

372వ రోజుకు చేరిన ఎసిసి ఫ్యాక్టరీ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 372వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ నాయకుడు కె.స్టీవెన్, ఆదినారాయణ, తుపాకుల నాగేశ్వరావు, గురవయ్య, బి.అంకయ్య, యహోషువా, సూర్యప్రకాష్ ప్రారంభించారు. దీక్షల్లో ఏనుగుల సాంబశివరావు, రమాదేవి, ఈ.శారమ్మ, డి.సువర్ణకుమారి, వేముల లక్ష్మి కూర్చున్నారు. కార్యక్రమంలో హగ్గయ్య, ఏసోబు, నాగమల్లేశ్వరి పాల్గొన్నారు. కాగా ఎసిసి యాజమాన్యం నిర్లక్ష్యానికి మరో సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుడు శీలం బెనర్జీ (59) గురువారం మృతి చెందాడు. బెనర్జీ సిమెంట్ ఫ్యాక్టరీలో 15 సంవత్సరాలు ఫిట్టర్‌గా పని చేశారు. ఫ్యాక్టరీ అక్రమ లాకౌట్ మూలంగా అనేక ఆర్థిక ఇబ్బందులను, ఆరోగ్యసమస్యలను ఎదుర్కొన్నాడు బెనర్జీ మృతికి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు సంతాపం తెలిపారు. దీక్ష శిబిరం వద్ద మౌనం పాటించారు.

యువజనోత్సవాల్లో ప్రతిభ చాటిన నిర్మల ఫార్మసీ విద్యార్థులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

బహుమతులు పొందిన విద్యార్థులతో యాజమాన్యం, అధ్యాపకులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో డిసెంబర్ 8, 9, 10 తేదీల్లో నిర్వహించిన అంతర కళాశాలల యువజన ఉత్సవాలలో 2025లో మంగళగిరి - ఆత్మకూరు ప్రాంతంలోని నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పలు విభాగాలలో బహుమతులు సాధించారు. ఆత్మకూరు నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థులు వివిధ కాలేజీల నుండి వచ్చిన విద్యార్థులతో పోటీ పడి, పోటీల్లో తమ సృనాత్మకతను చాటుకున్నారు. కొల్లేజ్ ఈవెంట్‌లో కె. జేష్మా రెండవ బహుమతి, రంగోలి పోటీలో కె.అక్షయా దుర్గా రెండవ బహుమతి, స్పాట్ పెయింటింగ్ పోటీలో షేక్ తమన్నా మూడవ బహుమతి సాధించారు. ఈ విజయాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపక వర్గం హృదయపూర్వకంగా అభినందిస్తూ, విద్యార్థులలోని సృజనాత్మక ప్రతిభను వెలికితీసేందుకు కళాశాల అందిస్తున్న ప్రోత్సాహం, అధ్యాపకుల నిబద్ధతయే ఈ విజయాలకు కారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్మల ఫార్మసీ కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ రెవ. సిస్టర్ జి. నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి. పాముల రెడ్డి, కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.లక్ష్మయ్య, ఫ్యాకల్టీ మెంబర్ బి. అలేఖ్య విద్యార్థులను అభినందిస్తూ, వారు మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

పుప్పాల కోటేశ్వరరావుకు పదవీ వ్యామోహం : వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

నూతనంగా ఎన్నికైన మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం

ప్రజాశక్తి - మంగళగిరి

పదవీ వ్యామోహంతో పుప్పాల కోటేశ్వరరావు అసోసియేషన్‌కు సంబంధం లేని కొందరిని కలుపుకొని, తానే అధ్యక్షుడిగా ప్రకటించుకున్నారని ది మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అవ్వారు కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి జి.శంకర్‌రెడ్డి ఆరోపించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమాశంలో అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఈ ఏడాది అక్టోబర్ 30వ తేదీన అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా పని చేసిన మంచా విజయ మోహనరావు, వీసం వెంకటేశ్వరరావు తదితరుల సమక్షంలో మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు అవ్వారు కృష్ణారావు అధ్యక్షుడిగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు చెప్పారు. మాజీ అధ్యక్షుడు పుప్పాల కోటేశ్వరరావు మరి కొందరు సభ్యులతో ఓ వర్గంగా ఏర్పడి తుది శ్వాస విడిచే వరకు తానే అధ్యక్షుడిగా కొనసాగాలన్న ఆలోచనతో, ఈ నెల 8వ తేదీన మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు అధ్యక్షుడిగా చెప్పుకుంటూ మరో కార్యవర్గాన్ని అక్రమంగా ప్రకటించుకున్నారని ఆరోపించారు. కోటేశ్వరరావు తీరును ఖండిస్తూ ఆయనతో పాటు పెద్దిరాజు, బాల మోహన్ రావు, నరసింహమూర్తిలను అసోసియేషన్ నుంచి తొలగిస్తున్నట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆలేటి పూర్ణచంద్రరావు, చంద్రకవి దుర్గారావు, సహాయ కార్యదర్శిలు జంజనం వెంకట సాంబశివరావు (జెఎస్ఆర్), బాణాల నాగేశ్వరరావు, కోశాధికారి నేరెళ్ల లక్ష్మణరావు, కార్యవర్గ సభ్యులు కుక్క మల్ల ప్రభాకర్, షరీఫ్, రుద్ర మోహన్ రావు, కలిగిరి శ్రీరాములు, ఎస్.కె. సుభాని పాల్గొన్నారు.

పాల్గొన్న అధ్యాపకులు

చలపతిలో విద్యార్థులు కెరీర్ గైడెన్స్

ప్రజాశక్తి - తాడికొండ

చలపతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మోతడకలో బేసిక్ సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగం ఆధ్వర్యంలో బి.టెక్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జర్మనీ నందు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పనిచేస్తున్న రాహుల్ చౌదరి పిన్నాక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పాత్రను వివరించారు. బి.టెక్ మొదటి సంవత్సరంలోనే విద్యార్థులు అనుసరించాల్సిన విజయ సూత్రాలు, అభివృద్ధి చేసుకోవాల్సిన ప్రధాన నైపుణ్యాలు, ఇంజనీరింగ్, టెక్నాలజీ కలయిక భవిష్యత్ అవకాశాలను ఎలా ప్రభావితం చేస్తుందనే అంశాలను సమగ్రంగా వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. నాగ శ్రీనివాసరావు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ వి.సుబ్బారావు, బిఎస్ హెచ్ విభాగాధిపతులు డాక్టర్ బి. తులసిరాణి,డి శంకరరావు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

బి.ఫార్మసీ, ఫార్మా డి ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో సెప్టెంబర్ అక్టోబర్ నెలలో జరిగిన బీఫార్మసీ 5వ సెమిస్టర్ సప్లమెంటరీ, ఫార్మా డి మొదటి సెమిస్టర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు సిఈ ఆలపాటి శివప్రసాద్ తెలిపారు. రీవాల్యు యేషన్ కొరకు ఈనెల 22వ తేదీలోపు ఒక్కొక్క పేపర్‌కు రూ.2070లు చొప్పున చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ అనూష

స్రబ్ టైఫస్ జ్వరంపై అవగాహన

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక ఇందిరానగర్ యూపీహెచ్సీలో గురువారం స్రబ్ టైఫస్ జ్వరంపై అవగాహన కార్యక్రమం జరిగింది. హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష రోగులు, ఏఎన్ఎంలు, ఆశాలకు అవగాహన కల్పించారు. స్రబ్ టైఫస్ అనేది ఒక బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ అని చిగ్గర్ మైట్ అనే నల్లిని పోలిన పురుగు కొట్టడం వలన వస్తుందన్నారు. పురుగు కుట్టినప్పుడు చుట్టూ ఎర్రగా ఉండి మధ్యలో నల్ల మచ్చ ఉంటుందన్నారు. చలి జ్వరం, దగ్గు, వాంతులు, కండరాల నొప్పులు లక్షణాలు ఉంటాయన్నారు. స్రబ్ టైఫస్ జ్వరంపై అశ్రద్ధ చేస్తే ఊపిరితిత్తులు, మెదడు, గుండె, లివర్ దెబ్బతిని ప్రాణాంతకంగా మారుతున్నన్నారు. వ్యాధి సోకకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. వ్యాధి లక్షణాలు కనబడితే సమీపంలోని ఆరోగ్య కేంద్రాల్లో ప్రభుత్వ అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసు కోవాలన్నారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఎ.శ్రీమన్నారాయణ, ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ కార్తీక, సీహెచ్ఓ వెంకటరమణ, ఎంపీహెచ్ఎస్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఫైన్ ఆర్ట్స్‌పై విద్య, ఉపాధిపై అవగాహన

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఫైన్ ఆర్ట్స్ విభాగంలో ఫైన్ ఆర్ట్స్ విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. ఫైన్ ఆర్ట్స్ కోర్సుల్లో ఉన్న అవకాశాలు, ఉన్నత విద్య ప్రాముఖ్యత, నిఫ్ట్ మరియు శాంతినికేతన్‌లో అడ్మిషన్ ప్రక్రియ, డిజైన్ రంగంలో అవసరమైన నైపుణ్యాలపై ఇద్దరూ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.కేరళ మాస్టర్ ఆఫ్ డిజైన్ విద్యార్థిని, ఆల్ ఇండియా రాంకర్, పూర్వ విద్యార్థిని పి. వైష్ణవి, విశ్వభారతి విశ్వవిద్యాలయం శాంతినికేతన్ (పశ్చిమ బెంగాల్) మాస్టర్ ఆఫ్ డిజైన్ విద్యార్థి బి.పవన్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య గంగాధర రావు అతిథులను సన్మానించారు. ఫైన్ ఆర్ట్స్ కోఆర్డినేటర్ పులిచెర్ల దేవకాంత్, అధ్యాపకులు బి.జాన్‌రత్న బాబు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జి.సునీల్ కుమార్

వైకుంఠ ఏకాదశి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

ఈనెల 30వ తేదీన మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలపై గురువారం దేవస్థానం దిగువ సన్నిధిలో ఉత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంగళగిరి తాసిల్దార్ దినేష్ రాఘవేంద్ర అధ్యక్ష వహించారు. ఈవో సునీల్ కుమార్ మాట్లాడుతూ యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని కోరారు. ఈనెల 30వ తేదీ ఉదయం నాలుగు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఉత్తర ద్వారా శంకు తీర్థం యాత్రికులకు శంఖం తీర్థం ఇవ్వబడుతుందని తెలిపారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావు, పట్టణ ఎస్ఐ పి.రవీంద్ర నాయక్, డాక్టర్ అనూష, ఎలక్ట్రికల్ ఏఈ చిట్టిబాబు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

పత్తి రైతులను కేంద్రం ఆదుకోవాలి : ఎంపి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఇటీవల సంభవించిన మొంథా తుపాను వల్ల పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నదని, సంక్షోభంలో ఉన్న పత్తి రైతులను కేంద్రం ఆదుకోవాలని గురువారం పార్లమెంట్‌లో టిడిపి ఫ్లోర్ లీడర్ అయిన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రస్తావించారు. తుపాను వల్ల సుమారు లక్ష 8 వేల ఎకరాల పంట పూర్తిగా దెబ్బతిందని, 1.25 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి పంట రంగు మారటం లేదా పాడైందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు, గుంటూరు, కృష్ణా, బాపట్ల జిల్లాల్లో ఎక్కువగా పంట దెబ్బతిందన్నారు. ఈ ఏడాది సిసిఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) తెచ్చిన స్లాట్ సిస్టమ్ వల్ల రైతులు పత్తిని అమ్ముకునేందుకు మరీ ఇబ్బంది పడుతున్నారని, ఈ స్లాట్‌లని మరింత పెంచాలని కోరారు. పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల, నడికుడి, నరసరావుపేటలో ఉన్న 4 జిన్నింగ్ మిల్లుల్లో 5450 క్వింటాళ్ల ప్రత్తిని ప్రాసెస్ చేయగల సామర్థ్యం ఉండి కూడా కేవలం 3550 క్వింటాళ్లను ఈ స్లాట్ సిస్టమ్ వల్ల ప్రాసెస్ చేస్తున్నాయని వివరించారు. కేంద్రం చొరవ చూపి సమస్యను పరిష్కారం చేసి, రైతులు తమ పత్తిని అమ్ముకోవడానికి వీలుగా సిసిఐ అన్ని జిన్నింగ్ మిల్లుల్లో స్లాట్లను పొడిగించాలని కోరారు. వర్షం వల్ల రంగు మారిన, తేమ ఉన్న పంటను తక్కువ ధరకైనా కొనాలన్నారు. పత్తి తేమ విషయంలో సిసిఐ విధించిన నిబంధనలను 18 శాతానికి సడలించాలని కోరారు.

స్పోర్ట్స్ మీట్ ప్రారంభిస్తున్న ఇంటర్ ఆర్ఐఒ

గెలుపోటములు కాదు.. ప్రయత్నం ముఖ్యం

కబడ్డీ తలపడుతున్న క్రీడాకారులు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టిజెపిఎస్ కాలేజీలో రెండ్రోజులపాటు నిర్వహించే 'మెగా స్పోర్ట్స్ మీట్-2025' గురువారం ప్రారంభమైంది. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, చెస్, క్యారమ్స్, షాట్‌పుట్, పరుగుపందెం, లాంగ్‌జంప్ పోటీల్లో క్రీడాకారులు పోటాపోటీగా తలపడ్డారు. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఇంటర్ విద్య ఆర్ఐఒ జి.సునీత హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, అయితే ప్రయత్నం చాలా ముఖ్యమని చెప్పారు. విద్యార్థులలో దాగిఉన్న క్రీడానైపుణ్యాలు వెలికి తీయడానికి ఈ పోటీలు దోహద పడుతాయన్నారు. కళాశాల సెక్రటరీ కెవి బ్రాహ్మం మాట్లాడుతూ విద్యాసంస్థలు విద్యతో పాటు క్రీడలకు కూడా పెద్ద పీటవేయాలని, తద్వారా విద్యార్థులు శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా దృడంగా ఉండి అన్ని రంగాల్లో రాణిస్తారని చెప్పారు. కార్యక్రమంలో శాప్ పూర్వ ఏవో పి.రామకృష్ణ, కళాశాల ట్రెజరర్ వి.కృష్ణానంద్, ప్రిన్సిపాల్ డాక్టర్ బివిహెచ్.కామేశ్వరశాస్త్రి, పీజీ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి, వ్యాయామ అధ్యాపకులు టి.వాసుదేవరరావు, కోచ్ ఆర్.శివాజీ పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన నూతన డిఇఒ సలీంబాషా

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నూతన డిఇఒ డాక్టర్ షేక్.సలీంబాషా గురువారం బాధ్యతలు స్వీకరించారు. అంగలూరు డైట్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సలీంబాషా బదిలీల్లో భాగంగా గుంటూరుకు వచ్చిన విషయం తెలిసిందే. బాధ్యతలు స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియాను కలిశారు. ఈ సందర్భంగా నూతన డిఇఒకు పలువురు విద్యాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు శుభాకాంక్షలు తెలిపాయి. హెచ్ఎంల సంఘం, యుటిఎఫ్, ఎస్‌టియు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమైన డిఇఒ మాట్లాడుతూ సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కాగా బుధవారమే సి.వి.రేణుక డిఇఒ బాధ్యతల నుండి రిలీవ్ అయ్యారు.

ప్రైవేట్ స్కూల్ మైనార్టీ యాజమాన్యం శుభాకాంక్షలు

నూతన డిఇఒగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ షేక్.సలీంబాషాకు గుంటూరు నగరంలోని ప్రైవేట్ స్కూల్ మైనార్టీ యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపింది. డిఇఒ కార్యాలయంలో నూతన డిఇఒను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో జైన్ హైస్కూల్ డైరెక్టర్ మొహమ్మద్ మున్ను, గీతాంజలి హైస్కూల్ డైరెక్టర్ షేక్.హుస్సేన్ మాస్టర్, మిల్లత్ స్కూల్ డైరెక్టర్ ఆబిత్‌బాష ఉన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్‌గా వందనాదేవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్‌గా సత్తెనపల్లికి చెందిన భీమినేని వందనాదేవి నియమితులయ్యారు. ఈ మేరకు టిడిపి అధిష్టానం నిర్ణయం తీసుకుంది. వందనాదేవి ఆమె ప్రస్తుతం ప్రత్తిపాడు నియోజకవర్గం పరిశీలకులుగా ఉన్నారు.

నేటి నుండి క్రెడాయ్ ప్రాపర్టీషో

ప్రజాశక్తి-గుంటూరు

రియల్ ఎస్టేట్ సంస్థ క్రెడాయ్ 8వ ప్రాపర్టీ షో శుక్ర, శని, ఆదివారాల్లో గుంటూరు సిద్దార్థ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహిస్తామని క్రెడాయ్ ఏపీ మాజీ చైర్మన్ ఆళ్ల శివారెడ్డి తెలిపారు. క్రెడాయ్ నాయకులు గుంటూరులో గురువారం నిర్వహించిన సమావేశంలో శివారెడ్డి మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకూ ప్రాపర్టీ షో ఉంటుందని, అన్ని రకాల బ్యాంకులు, బిల్డర్లు, మెటీరియల్ షాపులు పాల్గొని స్టాల్స్ ఏర్పాటు చేస్తాయని చెప్పారు. క్రెడాయ్ ప్రెసిడెంట్ మామిడి రాము మాట్లాడుతూ కొత్తగా సొంత ఇల్లు ఏర్పాటు చేసుకోవాలనుకున్న వారికి ఇది మంచి అవకాశమన్నారు. అన్ని తరగతుల వారికి అనువైన ఇండిపెండెంట్ హౌస్‌లు, అపార్ట్‌మెంట్‌లు, విల్లాస్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్లు, ఫ్లాట్స్, ఎక్స్‌పోలో కొనుగోలు చేసే సదుపాయం ఉంటుందని చెప్పారు. ప్రాపర్టీషో కన్వీనర్ తియ్యగూర వినోద్‌రెడ్డి, సెక్రెటరీ మెట్టు సాంబశివారెడ్డి మాట్లాడుతూ ప్రాపర్టీషోకు ప్రతిఒక్కరికీ ఉచిత ప్రవేశంతోపాటు ఉచితంగా మొక్కలను అంస్తామని తెలిపారు. సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ శివనాగేశ్వరరావు, ట్రెజరర్ ఆళ్ల నాగార్జునరెడ్డి, ఈసీ కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.

ఏలూరు కో-ఆపరేటివ్ బ్యాంకు బ్రాంచి ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు : ది ఏలూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 8వ బ్రాంచ్‌ను గురువారం గుంటూరులో ప్రారంభించారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నసీర్ అహ్మద్, గుంటూరు అర్బన్ బ్యాంక్ చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, బ్యాంకు చైర్మన్ అంబికా ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు, నూతన ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

పురస్కారాలు అందజేస్తున్న డాక్టర్ స్వర్ణలతాదేవి

ఘనంగా రేడియో రంజన్ అవార్డుల ప్రదానోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

సమాజ హితం కోసం సమాజ అభివృద్ధి కోసం రేడియో రంజన్ 90.4 ఎఫ్ఎం పనిచేస్తుందని, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించాలనే ఆశయంతో కృషి చేస్తోందని కార్డ్స్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎం.స్వర్ణలతాదేవి అన్నారు. రేడియో రంజన్ 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరులోని సంతోష్ నగర్, ఆర్నాల్డ్ పౌలస్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రదానోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రేడియో రంజన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఫ్రాంక్ విశ్వనాథ్ రేడియో రంజన్ ద్వారా పేద వర్గాల విద్యాభివృద్ధి కోసం, ప్రభుత్వం అందిస్తున్న విద్యావకాశాలను ప్రజలను తెలియజేస్తోందని చెప్పారు. రేడియో రంజన్ డైరెక్టర్ ఎం.సత్య వాణి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంబంధించిన వినూత్న కార్యక్రమాలను ఎఫ్ఎం ద్వారా అందిస్తున్నామని తెలిపారు. కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, చిన్న పిల్లలు తదితర వర్గాలకు సంబంధించిన ప్రోగ్రామ్స్ ప్రసారం చేస్తోందన్నారు. అనంతరం డాక్టర్ ఎ.ప్రియాంకకు వైద్య రంగంలో, వి.శివరామప్రసాద్‌కు విపత్తుల నిర్వహణలో, పి.అల్లాబక్షుకు సామాజిక సేవా రంగంలో, ఎస్.మాధవికి సేవారంగంలో, సిహెచ్ విజయ్‌కుమార్‌కు బాలకార్మిక విభాగంలో, పి.రామభాస్కర్‌కు పత్రికా రంగంలో, సునీత రంగధామ్‌కు అవార్డులను ప్రదానం చేశారు. వీరిని డాక్టర్ ఎం.స్వర్ణలతాదేవి, రేడియో రంజన్ డైరెక్టర్ సత్యవాణి, కార్డ్స్ డెప్యూటి డైరెక్టర్ టి.అమర్నాథ్ రేడియో రంజన్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.అనిత, సిబ్బంది సంధ్య, వాణి, సుకన్య, సాయిగిరీష్ సత్కరించారు.

చిన్న కథల పోటీల విజేతలకు 14న పురస్కారాల ప్రదానం

ప్రజాశక్తి-గుంటూరు : జాతీయస్థాయి చిన్న కథల పోటీల్లో విజేతలకు 16వ సోమేపల్లి సాహితీ పురస్కారాల ప్రదానోత్సవ సభ ఈనెల 14వ తేదిన 'రమ్యభారతి' ఆధ్వర్యంలో గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోని అన్నమయ్య గ్రంథా లయ మీటింగ్ హాల్‌లో నిర్వహించ నున్నట్లు పురస్కార కమిటీ నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ సాహితీవేత్త వేముల హజరత్తయ్యగుప్త అధ్యక్షతన జరిగే ఈ సభలో ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్.డి.విల్సన్ ముఖ్య అతిథిగా, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షులు చిల్లర భవానీదేవి తదితరులు హాజరవుతారని తెలిపారు. ప్రథమ పురస్కారం శింగరాజు శ్రీనివాసరావు, ద్వితీయ. తృతీయ పురస్కారాలను జి.రంగబాబు, జిఎస్‌కె కరీముల్లా, మరో ముగ్గురికి ప్రత్యేక బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

మాట్లాడుతున్న దేబాశిష్ హైట్

వ్యాపారంలో మరింత కీలకంగా ఎఐ

ఆర్‌విఆర్ అండ్ జెసిలో ఎంబిఎ విద్యార్థులకు వర్క్‌షాప్‌లో ఐటిసి జీఎం

ప్రజాశక్తి-గుంటూరు

ఆధునిక వ్యాపార ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర మరింత కీలకమవుతుందని ఐటిసి జనరల్ మేనేజర్ దేబాశిష్ హైట్ అన్నారు. చౌడవరలోని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి మేనేజ్‌మెంట్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఎంబిఎ విద్యార్థులకు 'రీ ఇన్వెస్టిగేటింగ్ బిజినెస్ త్రూ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్' అంశంపై గురువారం వర్క్‌షాప్ నిర్వహించారు. దేబాశిష్ హైట్ మాట్లాడుతూ విద్యార్థులకు, వ్యాపార సంస్థల్లో నిర్ణయాలు తీసుకునే విధానం, వినియోగదారుల ప్రవర్తన విశ్లేషణ, సరఫరా దశ నిర్వహణ, మానవ వనరుల అభివృద్ధి వంటి కీలక విభాగాల్లో ఎఐ తెచ్చిన విప్లవాత్మక మార్పులను వివరించారు. భవిష్యత్ పోటీ ప్రపంచంలో ముందంజలో ఉండాలంటే విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను వ్యాపార నిర్వహణ నైపుణ్యాలతో సమన్వయం చేసుకోవడం అత్యవసరమని సూచించారు. ఆధునిక డిజిటల్ యుగంలో ప్రతిరంగం సాంకేతికతపై ఆధారపడుతోందని, అందుకు అనుగుణంగా విద్యార్థులు తమ కెరీర్‌ను రూపొందించుకోవాలని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె. మద్దినేని సూచించారు. తమ కళాశాలలో మేనేజ్‌మెంట్ సైన్సెస్ విభాగంలో ఎఐ అండ్ డేటా సైన్స్ ఫర్ బిజినెస్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ వంటి ఆధునిక సాంకేతిక కోర్సులను అందిస్తున్నామని కళాశాల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ టి.శ్రీకృష్ణ పాల్గొన్నారు.